
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 01, నవంబర్ 2025 | 16 పేజీలు






# నేరస్తులపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ నర్సింహ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

సైబర్ నేరాల పట్ల చైతన్యం కలిగించాలి గంజాయి నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలి


# ఫలితాల సాధనపై.. ఫోకస్

నేటి నుండి ఇంటర్ విద్యార్థులకు 90 రోజుల ప్రణాళిక

ప్రతిరోజు సాయంత్రం గంటపాటు నిర్వహణ

మూడు నెలల పాటు ప్రత్యేక తరగతుల నిర్వహణ

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల టైం టేబుల్ విడుదల



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఈ విద్యా సంవత్సరం ఇంటర్లో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు నుండే ప్రచారాలు చేపట్టి ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇప్పటికే కాలేజీల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఫేస్ గుర్తింపు

2లో..



2లో..

రోజుకో మలుపు తిరుగుతున్న దాన్యం గోల్ మాల్ వ్యవహారాలు

సాగు చేయకుండానే ధాన్యం పండినట్లు

తూకం వేయకపోయినా కొనుగోలు చేసినట్లు

మిల్లుల్లో ధాన్యం దిగినట్టు ట్రాక్ షీట్ల సృష్టింపు

విజిలెన్స్ విచారణలో వెల్లడైన అక్రమాలు

సిఫారసులకే పరిమితమైన చర్యలు

దారి మళ్లిన కోట్లాది రూపాయల ప్రజాధనం తిరిగి చేరేనా

కొంతమంది మిల్లర్లమాయాజాలంతో సుమారుగా రూ.843 కోట్ల దాన్యం మాయం

# ధాన్యం నిలువలపై ఆరా తీసేందుకు రంగంలోకి దిగిన విజిలెన్స్ శాఖ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

జిల్లా సివిల్ సప్లై శాఖ చరిత్రలో ఎప్పుడూ లేని స్థాయిలో వెలుగులోకి వస్తున్న దాన్యం మాయం కేసులు వ్యవస్థపరమైన అవినీతికి సజీవ ఉదాహరణగా మారాయి. విజిలెన్స్ విభాగం చేసిన ప్రాథమిక విచారణలు, డిస్ట్రిక్ట్ గోదాములు, మిల్లింగ్ సెంటర్లు, ,మార్కెటింగ్ యార్డుల్లోని ట్రాక్ షీట్లను పరిశీలించగా, అబ్బురపరిచే వివరాలు బయటపడ్డాయి. తవ్వినాకొద్ది

# దేవుడి సొమ్ముకే.. శఠగోపం

చేతులు తడిపితే కేసులు మాఫీనే నా..

ఎండోమెంట్‌లో ఇదో కమిట్మెంట్

కేసుల పాలవుతున్న మారని ఉద్యోగుల పనితీరు తీరు

యాదగిరిగుట్ట దేవస్థానంలో లోపాల బహిర్గతం

ఆరు నెలల్లో... నాలుగు ఈవోలు

భక్తుల విశ్వాసం ప్రమాదంలో!

లంచాలు, పైరవీలు, ఒకే చోట ఏళ్ల తరబడి ఉద్యోగం...

ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

## దేవాదాయం ఇక పూర్తిగా దైవాదినమే

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

తెలంగాణలో అతి పురాతన, మహిమాన్వితమైశ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలోఅవినీతి, లంచాలు, అక్రమాలు రోజురోజుకు విస్తరిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఒకే చోటసంవత్సరాల తరబడి ఉద్యోగులు కొనసాగడం, పైరవీలు మామూలుగా మారిపోవడంతో భక్తులకుతీవ్ర అన్యాయం జరుగుతోందని భక్తులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. దేవుడనే భయమే లేకుండా ఉద్యోగులు లంచాలకేప్రాధాన్యత ఇవ్వడంతో దేవస్థాన ఆదాయంగండిపడుతోంది. నిజాయితీతో పనిచేసే సిబ్బందిని పక్కనపెట్టి లంచగొండులే ఆధిపత్యం చెలాయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆధ్యాత్మికతకు ప్రతీకగా,

2లో..



# చిన్నారిపై కామాంధుల దాడి

## పోలీసుల అదుపులో కామాంధులు

చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ముక్కుపచ్చలారని మూడున్నర ఏళ్ల బాలికపై ఇద్దరు కామాంధులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ వలస కూలీ జంట జీవనోపాధి నిమిత్తం వలసవచ్చి స్థానిక పరిశ్రమలో పెయింటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. వీరి ఇంటి పక్కనే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దినేష్ (42), శివరాజ్ (45) బ్యాచిలర్లుగా నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో బాలిక రోడ్డుపై ఆడుకుంటూ ఉండగా, నిందితులు ఆమెకు మిఠాయిలను చూపి మోసపూరితంగా ఇంటిలోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాలిక కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వారు అక్కడికి చేరుకొని తలుపు పగులగొట్టి చిన్నారిని రక్షి ంచారు. స్థానికులు ఆగ్రహంతో

2లో...

## ఫలితాల సాధనపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యక్రమం అమలు చేస్తున్నారు. లెక్చరర్లు, విద్యార్థులకు ఫేస్ గుర్తింపు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా 70 శాతం హాజరు ఉంటేనే విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించే విధంగా ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. నిర్ణయించిన శాతం లోపు హాజరు ఉంటే పరీక్ష ఫీజు తీసుకోరు. దీంతో తరగతులకు విద్యార్థుల హాజరు శాతం పెరిగింది. విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోతే తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నారు. కారణాలను తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంటర్ బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి 90 రోజుల ప్రణాళిక అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ ప్రణాళిక అమలు జరగనుంది. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా ఈ ప్రణాళిక అమలు చేస్తారు. నవంబర్ ఒకటి నుంచి 90 రోజుల ప్రణాళిక అమలు చేసేందుకు ఆయా జిల్లాల్లో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం గంటసేపు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారు. కళాశాల సమయం ముగిసిన తర్వాత ఈ ప్రత్యేక తరగతులు జరుగుతాయి. నవంబర్ 1 నుంచి 3 నెలలపాటు అంటే 2026 జనవరి వరకు కొనసాగుతాయి. సూర్యాపేట జిల్లాలో ఉన్న ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3,003 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రథమ సంవత్సరంలో 1,559 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 1,444 మంది విద్యార్థులు ఉన్నారు. గత విద్యా సంవత్సరం వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఈ విద్యా సంవత్సరం నూరు శాతం ఫలితాలను సాధించే దిశగా ప్రత్యేక తరగతుల నిర్వహణపై అధికా రులు ఫోకస్ పెట్టారు. ప్రత్యేక తరగతుల్లో స్లిప్ టెస్టులు నిర్వహించడంతోపాటు బోధించిన పాఠాలను రివ్యూ చేయనున్నారు. గత విద్యా సంవత్సరం డిసెంబర్ నుండి ప్రారంభమైన ప్రత్యేక తరగతులు ఈ సంవత్సరం నెలరోజులు ముందే ప్రారంభిస్తున్నారు. ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు 2026 ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించారు. దీంతో సిలబస్ అనుకున్న సమయంలో పూర్తి చేసేందుకు లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలలకు రాని విద్యార్థులను, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. నేటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నందున విద్యార్థుల తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకున్నారు. విద్యార్థులు చదువుల వెనుక పడితే, స్లిప్ టెస్టుల్లో, ఇతర పరీక్షల్లో మార్కులు తక్కువగా వస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయనున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా వాట్సాప్ గ్రూప్ లో పంపనున్నారు. 90 రోజుల ప్రణాళిక అమలులో భాగంగా సెంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ జిల్లాలోని జూనియర్ కాలేజీలలో ప్రధానాచార్యులు, లెక్చరర్లతో సమావేశాలు నిర్వహించి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ముందస్తుగానే 90 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తారు. ఈ ప్రత్యేక తరగ తుల్లో విద్యార్థులకు బోధించాల్సిన అంశాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇది ఇలా ఉండగా ఈసారి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరిలోనే ప్రారంభమవుతున్నాయి. ఎప్పుడైనా ఫిబ్రవరిలో ప్రాక్టికల్ మార్చిలో థియరీ పరీక్షలు జరిగేవి. కానీ ఈ విద్యా సంవత్సరం ఫిబ్రవరిలోనే ప్రాక్టికల్, థియరీ పరీక్షలు ప్రారంభించే విధంగా ఇంటర్ బోర్డు అధికారులు శుక్రవారం షెడ్యూల్ విడుదల చేశారు. 2026 ఫిబ్రవరి 2 నుండి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. 2026 జనవరి 21న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్షలు, 22న ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగే విధంగా షెడ్యూల్ ప్రకటించారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 23న, ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 24న నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25న ప్రారంభమవుతాయి. మార్చి 17 వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి. ద్వితీయ సంవత్సరం థియరీ పరీక్షలు ఫిబ్రవరి 26న ప్రారంభమై మార్చి 18న ముగుస్తాయి. ఒకరోజు ప్రథమ సంవత్సరం మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. పరీక్షల షెడ్యూలు ప్రకటనతో సిలబస్ పూర్తి చేసే పనిలో లెక్చరర్లు నిమగ్నమయ్యారు. ప్రాక్టికల్స్ చేయిస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షల నాటికి విద్యార్థులను సిద్ధం చేసేలా కాలేజీల్లో ప్రయోగాలు చేయిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యా సంవత్సరం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రిన్సిపాల్, లెక్చరర్లు శ్రమిస్తున్నారు. జిల్లాలను ఫలితాలలో అగ్రభాగంలో నిలిపేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తున్నారు.

## దేవుడు సొమ్ముకే శఠగోపం

**(మొదటి పేజీ తరువాయి..)**

లక్షలాది మంది భక్తుల మనసులో విశ్వాస స్థలంగా నిలిచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఇప్పుడు భక్తి కంటే అవినీతి ఆరోపణల చర్చలకు కేంద్రంగా మారింది. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థ ,ఇవన్నీ కలసి దేవుడి ఇంటినే లంచగొండుల రాజ్యంగా మార్చేస్తున్నారని స్వామి వారి భక్తులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఆరు నెలల కాల వ్యవధిలో నలుగురు ఈవోలు మారడంతో తరచూ వివాదాస్పద సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

**ఏళ్ల తరబడి ఒకే చోట ఉద్యోగం...**

దేవస్థానం విభాగాల్లో పదేళ్ల తరబడి అదే ఉద్యోగులు కొనసాగడం వల్ల, వారు వ్యవస్థను తమ వ్యక్తిగత ఆస్తిలా మార్చుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బదిలీల వ్యవస్థ రూపకల్పనలో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల పారదర్శకత సర్వత్రా కనుమరుగైంది. అధికారులూ, కాంట్రాక్టర్లూ, కొంతమంది ప్రభావశీల రాజకీయ నేతల మద్దతుతో అవినీతి ఒక నిరంతర చక్రంలా మారిందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఊడెపు రామారావు కేసు వ్యవస్థ వైఫల్యానికి ప్రతీక..1997లో విద్యుత్ శాఖలో ఏఈగా నియమితులైన ఊడెపు వెంకట రామారావు, తన తండ్రి కారుణ్య నియమాల ప్రకారం యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగంలో చేరారు. అప్పటి నుండి 27 సంవత్సరాలుగా అదే దేవస్థానంలోనే కొనసాగుతూ, ప్రమోషన్లతో పాటు ప్రభావం పెంచుకున్నారు. సురక్షా సిబ్బంది వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని ఆరోపణలతో కొంతకాలం క్రితం సస్పెండ్ అయిన ఈయన, కేవలం 9 నెలల్లోనే తిరిగి విధుల్లో చేరడం, అవినీతి జాలం ఎంత బలంగా ఉందో సూచిస్తుంది. తాజాగా ఎస్.ఈ హోదాలో బాధ్యతలు స్వీకరించిన రామారావు, కాంట్రాక్టర్ వద్ద రూ.1.9 లక్షల లంచం తీసుకుంటూ విజిలెన్స్ అధికారుల చేత రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం, దేవస్థాన చరిత్రలోనే మైలురాయి సంఘటనగా నిలిచింది. దేవుడి ముందు కూడా లంచం తీసుకునే ధైర్యం అన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి.

**దేవస్థాన ఆదాయం పై అనేక అనుమానాలు..**

దేవస్థాన ఆదాయంలో అనేక అవకతవకలు బయటపడినట్లు సమాచారం. చింతపండు, పసుపు, కొబ్బరికాయ వంటి అర్చన సామగ్రి విక్రయాల్లో వేల రూపాయల వ్యత్యాసాలు కనిపించగా, భక్తుల కానుకల లెక్కల్లో పారదర్శకత లేకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. దేవస్థానం కాంట్రాక్టర్లు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందనడం బహిరంగ రహస్యం. ఒక్కో టెండర్ మంజూరు వెనుక ప్రత్యేక పంచాయితీ జరుగుతుందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్క? దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తరచుగా మారడం, స్థానిక రాజకీయ ఒత్తిళ్లు, కొంత మంది అధికారుల మోన సమ్మతి కారణంగా వ్యవస్థలో సంస్కారం లేకుండా పోయింది. గత 10 ఏళ్లలో దేవస్థానం ఈఓలు 12 మందికి పైగా మారినా, ఎవరూ సుస్థిరమైన వ్యవస్థను నెలకొల్పలేకపోయారన్న ఆరోపణలు లేకపోలేదు. ఫలితంగా, కిందిస్థాయి ఉద్యోగుల్లో కొంతమంది మరో అడుగు ముందు కేసి, ఆర్డర్లు, టెండర్లు, కాంట్రాక్టులపై తామే నిర్ణయాలు తీసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.

**వరుస వివాదాలపై దుమ్మెత్తి పోస్తున్న భక్తులు..**

తమ కానుకలతో దేవుడిని దర్శించుకునే భక్తులు ఇప్పుడు ఆశీర్వాదం కన్నా నిరాశతో ఆలయం విడిచిపెడుతున్నారట. అర్చకులు, సిబ్బంది కొందరికి కనీస భక్తి గౌరవం లేదని, లంచాలు ఇవ్వకపోతే పనులు జరగడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు,. ఎంతో పవిత్రమైన శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అనేక అవకతవకల ఆరోపణలు వెలుగులోకి రావడంతో పాటు నిత్యం ఏదో ఒక సంఘటన వివాదాస్పదంగా మారుతున్న దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించడం లేదని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి .దేవస్థానం పరిపాలనలో పూర్తి ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆధ్యాత్మిక వ్యవహారాల నిపుణులు, పరిపాలనా నిపుణులు ఇద్దరూ ఒకే అభిప్రాయంతో ఉన్నారు. యాదగిరిగుట్ట లాంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన దేవస్థానంలో ఒకే చోట దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే బదిలీ చేయాలని పలువురు స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు. బహిర్గత లెక్కలు, ఆడిట్ వ్యవస్థను ఆన్‌లైన్‌లో పారదర్శకంగా ఉంచాలని, భక్తి సేవను వ్యాపారంగా మార్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ కళ్లెదుటే చోటు చేసుకుంటున్న అవినీతిని అదుపు చేయగలదా? యాదగిరిగుట్ట పవిత్రతను కాపాడగలదా? భక్తులు ముక్కు సూటిగానే ప్రశ్నిస్తున్నారు.

## చిన్నారిపై కామాంధుల దాడి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిందితులను చితకబాదిన అనంతరం పోలీసులకు అప్పగించారు. బాలికను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా వలస కూలీలు నిత్యం గంజాయి మత్తులో తులియాడుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వలస కార్మికులు నివాసముండే ప్రాంతాలపై పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి : జిల్లా కలెక్టర్

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 31:**



రైతులు వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. శుక్రవారం అనుముల మండలం రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17!! తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

### పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్,సాగర్, ఎస్ ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ ఆస్పత్రిలో మహిళా మృతి

## వైద్యుల నిర్లక్ష్యమంటూ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన



**మిర్యాలగూడ, అక్టోబర్ 31,** ఉబ్బసం వ్యాధికి చికిత్స కోసం వచ్చిన మహిళ సకాలంలో వైద్యం అందక మృతి చెందిన ఘటన శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో జరిగింది. వైద్యుడి నిర్లక్ష్యం వలన మహిళ మృతి చెందిందంటూ ఆరోపిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ములకల కాల్వకు చెందిన నాగిళ్ల వెంకమ్మ దగ్గు, జ్వరం, ఆయాసం తో చికిత్స నిమిత్తం తన కుమారుడు ప్రదీప్ ని తీసుకొని 8గంటల సమయంలో ఏరియా ఆసుపత్రికి వచ్చిందని, డ్యూటీ డాక్టర్ నెహ్రూ 9:30 గంటలకు డ్యూటీ నుంచి దిగిపోయేంతవరకు వెంకమ్మకు వైద్యం చేయకుండా నిర్లక్ష్యం చేశాడని ఆరోపించారు. దీంతో ఆమెకు ఆయాసం ఎక్కువైపోయి ఊపిరి ఆడని పరిస్థితుల్లో డ్యూటీ కి వచ్చిన డాక్టర్ ఫాతిమా ఆక్సిజన్ పెట్టాలంటూ సిబ్బందికి పురమాయించారని అయినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో ఆయాసం ఎక్కువయ్యి ఊపిరాడని పరిస్థితుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతుండగా కుమారుడు వెళ్లి డాక్టర్కు పరిస్థితిని వివరించగా హుటాహుటిగా వచ్చిన డాక్టర్ ఫాతిమా ఆక్సిజన్ ఎందుకు పెట్టలేదు అంటూ సిబ్బందిని మందలించి, అప్పటికప్పుడు ఆక్సిజన్ పెట్టారన్నారు. అప్పటికే పరిస్థితి చేయి జారిపోవడంతో ఆక్సిజన్ పెట్టిన 15 నిమిషాలకే మహిళ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వైద్యం అందక వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మహిళ మృతి చెందిందని డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. తల్లి మృతితో ఒంటరైన ప్రదీప్ ను ప్రభుత్వం ఆదుకోవాలని, నిరుపేదైన అతని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రభుత్వం ఉచిత చదువులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, వెంకన్న, రాము, సోమయ్య, ఎల్లమ్మ, బుజ్జి, కవిత,ఏడుకొండలు రాంబాబు తదితరులు ఉన్నారు.

# పోలీసుల వేధింపులతో వివాహిత మహిళ ఆత్మహత్య

### తుంగతుర్తి ఎస్ఐ వేధింపులే కారణం

### మృతురాలి భర్త, కుటుంబ సభ్యుల ఆరోపన

**తుంగతుర్తి, అక్టోబర్, 31 ప్రభాతవార్త.** దొంగతనం చేసిందనే నెపంతో తన భార్య అగు రామన బోయిన సోమ నరసమ్మ (50) ను ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వేధింపులకు గురి చేయడంతో వేధింపులు తాళలేక తన భార్య గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది.వెంపటి గ్రామానికి చెందిన మృతురాలి భర్త రామన బోయిన సోమయ్య తెలిపారు. ఇట్టి ఆత్మహత్యకు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులు కారణమని తెలిపారు. ఈ మేరకు వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన భార్య ఆత్మహత్యకు ప్రధాన కారణం ఎస్సై వేధింపులే కారణమని తెలిపాడు. తన సోదరుడైన మల్లయ్య ఇంట్లో తన భార్య బంగారం దొంగతనం చేసిందని తన భార్యను గత రెండు రోజులుగా స్టేషన్ కు పిలిపించి బలవంతంగా ఒప్పుకోవాలని వేధించినట్లు తెలిపారు. గత 15 రోజుల క్రితం తన భార్య సోమ నర్సమ్మ (50) బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందనే నెపంతో సోమ నర్సమ్మ పై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో తన అన్న మల్లయ్య ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో వెంపటి, తుంగతుర్తి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, తన అన్న మల్లయ్య కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన భార్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలుమార్లు ఫిర్యాదు చేయగా పోలీసులు, తన భార్యను స్టేషన్ కు తీసుకువచ్చి ఉదయం నుండి రాత్రి 8 గంటల వరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఇంటికి పంపకుండా ఉంచినట్లు తెలిపారు . ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిల అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. దీనితో తీవ్ర ఆవేదనకు గురైన తన భార్య రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. తన భార్య మృతికి కారణమైన ఎస్సై తో పాటు గ్రామానికి చెందిన పెద్దమనుషులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

# సర్దార్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## యువతకు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ పిలుపు



**కట్టంగూర్ అక్టోబర్ 31 I ప్రభాత వార్త** ఉక్కు మనిషిగా పేరుందిన భారతదేశ తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ని నేటి తరం యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ పిలుపునిచ్చారు. దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ని పురస్కరించుకొని దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో 200 మంది విద్యార్థులు, ప్రజలతో కలిసి ఐక్యమైక్యత పరుగుకి నిర్వహించారు. విద్యార్థులు యువత సర్దార్ పటేల్ను స్మరిస్తూ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశ తొలి హోం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు బాటలు వేశారని కొనియాడారు. సర్దార్ సమయ స్ఫూర్తి ధైర్యంతోనే నాడు నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైనదని గుర్తు చేశారు. సర్దార్ పటేల్ ధైర్యసాహసాలు సాసోపేతమైన నిర్ణయాలతో ఉక్కుమనిషిగా ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. నేటితరం ఆయన బాటలో పయనించి భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు మహమ్మద్ గఫూర్, అంతోని, శ్రీనివాస్ రెడ్డి, విటల్, ఏఎస్ఐ నాయిని శ్రీనివాస,హెడ్ కానిస్టేబుల్ మూనాస సత్యనారాయణ, గ్రామ పోలీసు అధికారి బందారు సతీష్, పోలీస్ సిబ్బంది గౌతమి, అనుష, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ఉద్యోగిగా చేసిన పనులతోనే ప్రజల్లో గుర్తింపు

### సేవలో అంకితభావం – సన్మానంలో సంతోషం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఉద్యోగంలో ఉన్న సమయంలో చేసిన పనులతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని పలువురు సూచించారు. చిట్యాల పట్టణంలో విద్యుత్ శాఖ లైన్మెన్ గా పనిచేస్తున్న మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ ఉద్యోగ విరమణ నేపథ్యంలో గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఉద్యోగ మిత్ర) ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తన ఉద్యోగ జీవితం అంతా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో కీలక పాత్ర పోషించిన యూసుఫ్ కృషిని అందరూ ప్రశంసించారు. కష్టకాలాల్లోనూ, వర్షం గాలుల్లోనూ విధి నిర్వర్తించిన ఆయన అంకితభావం అందరికీ ఆదర్శమని సహోద్యోగులు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ మిత్ర మాజీ అధ్యక్షుడు మారుపాకల అంజయ్య, ప్రధానకార్యదర్శి గరిసె అంజయ్య, కోశాధికారి పంతంగి వెంకటేశం, సహాయకార్యదర్శి దుబ్బ శివలింగం, సభ్యులు సోమగోని రవి పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ శాఖ గురై మూడు గేదెలు మృతి

నాగారం అక్టోబర్ 31 ప్రభాతవార్త.



విద్యుత్ షాక్ గురై మూడు గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో చోటుచేసుకుంది రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా రైతు పేరాల చంద్రయ్య తన వ్యవసాయ క్షేత్రంలో గేదెలను మేపుతుండగా ఇటీవల తుఫాన్ ప్రభావం వల్ల కరెంటు తీగలు నేలకొరిగినాయి గేదెలు మేతమేసుకుంటూ కరెంట్ తీగలు తగిలి మృతి చెందాయని తెలిపారు సుమారు రెండు లక్షల రూపాయలు ఖరీదు చేస్తాయని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరారు.

## శిశు విక్రయాలు చట్టరీత్యా నేరం

### ఐసిడిఎస్ సీడీపీఓ లావణ్య కుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ



**చిట్యాల రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** శిశు విక్రయాల వంటి అక్రమ చర్యలు జరిగితే చట్టరీత్యా తీవ్ర నేరంగా పరిగణిస్తామని ఐసిడిఎస్ సీడీపీఓ లావణ్య కుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ హెచ్చరించారు. చిట్యాల మండలం లోని వెలిమినేడు సెక్టార్ సమావేశాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై అంగన్వాడీ టీచర్లకు, గర్భిణులు, బాలింతలకు చట్టపరమైన మార్గదర్శకాలు, దత్తత విధానాలు, బాలల సంక్షేమం, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.అనంతరం సీడీపీవో లావణ్య కుమారి మాట్లాడుతూ శిశువులను విక్రయించడం, అక్రమంగా దత్తతకు ఇవ్వడం చట్ట విరుద్ధం అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అంగన్వాడీ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలన్నారు. దత్తత తీసుకోవాలనుకునే వారు చట్ట బద్ధ మార్గాల ద్వారా మాత్రమే ముందుకు రావాలని తెలిపారు. ఏసీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో బాలికల రక్షణ, సెక్స్ రేషియో సమతౌల్యం కాపాడే దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల్లో చట్టపరమైన చైతన్యం పెంపునకు అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి టీచర్లు, తల్లులు గర్భిణీలు, పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా 2కే రన్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2కే రన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ ఆలయం నుండి నంది చౌరస్తా వరకు 2కె రన్ చేపట్టారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అతన్ని స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్ని నిర్వ హించినట్లు ఎంపీడీవో రామకృష్ణ, ఎస్సై చిరంజీవి తెలిపారు.ఈ రన్ సుమారు 120 మంది టీఎస్ ఆర్డబ్ల్యుఎస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# చెత్త పాలన. గొందులలో సందులలో పేరుకుపోయిన చెత్త

**మురుగు కంపు....**
**వీధులలో వీధి కుక్కల స్వైర విహారం.**
**... చిన్నారులు వృద్ధుల బెంబేలు....**
**ప్రధాన రహదారులలో తిష్టవేస్తున్న పశువులు.**
**చిన్న వర్షం వస్తే ప్రధాన రహదారులపై నీటి వరద..... పాలనను గాలికి వదిలేసిన మున్సిపల్ అధికార గణం...**

*కోదాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*



65వ జాతీయ రహదారిపై నెలకొన్న కోదాడ పట్టణం 80 వేల జనాభాతో వేగంగా అభివృద్ధి చెందుతుంది. వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ పరిణామం లో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న కోదాడ పట్టణం మున్సిపాలిటీగా రూపాంతరం చెందినప్పటికీ పాలనలో మాత్రం ఆరడుగుల వెనక్కు వెళ్లిందని పట్టణ ప్రజలు బహిరంగ విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడే పట్టణ పారిశుధ్యం బాగా ఉండేదని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మాత్రం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందని, ఏ కాలనీలోను, వీధులలోను సందులలో కూడా చెత్త పేరుకుపోయి మురుగు కంపు కొడుతుందని, పారిశుధ్య లోపంతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒకసారి కూడా కొన్ని కాలనీలకు చెత్తను సేకరించే వాహనం దర్శనం



ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అన్నీ ఉన్న.. అల్లుడులో శని ఉన్న చందంగా....... కోదాడ మున్సిపాలిటీకి సాలు సరి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంటిపన్నుల రూపంలో తమ ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పటికీ వసతులు మాత్రం శూన్యం అని అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గం లేకపోవడంతో అధికారులదే ఇస్తారాజ్యమైంది..... పట్టణంలో నీ రహదారులు గుంటలతో, తేలిన కంకర రాళ్లతో ద్విచక్ర వాహనాలు నడిపే పరిస్థితి లేదు. ఇక మురికి కాలువల సంగతి చెప్పనవసరం లేదు. సకాలంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో వండు పేరుకుపోయి నిల్వ ఉండడంతో కంపు కొడుతున్నాయి. వారానికి ఒకసారైనా మునిసిపల్ ఉన్నతాధికారి కనీస పర్యవేక్షణ లేదని, ఈ పరిస్థితిలో సిబ్బంది ఎలా పని చేస్తారనే విమర్శ వినిపిస్తుంది. వీధులలో కుక్కలు పందులు.. ప్రధాన రహదారులపై పశువుల సమూహం...... పట్టణంలో ఓపక్క కోతులు మరోపక్క పందులుఇష్టారాజ్యంగా సంచరిస్తున్నప్పటికీ నిలువరించే పరిస్థితి లేదు. కుక్కల బెడదతో చిన్నారులు వృద్ధులు ఆరు బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే పలువురు చిన్నారులు, పెద్దలు కుక్కల కాటున పడ్డారు. ఇక కోతులు ఇళ్లలో జొరబడి నానా పరేషాన్ చేస్తున్నాయి. వీటిని నిలువరించేందుకు మున్సిపల్ అధికార కనీసచర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక 24 గంటలు మందల మందలుగా పశువులు సూర్యాపేట హుజూర్నగర్ ఖమ్మం విజయవాడ వెళ్లే ప్రధాన రహదారులపై తిష్ట వేస్తున్నప్పటికీ పట్టించుకునే దిక్కు లేదు. పశువుల యజమానుల ను మందలించిన పరిస్థితి లేదు. దీంతో



అప్పుడప్పుడు ప్రమాదాలు సంభవించిన సంఘటనలు కూడా ఉన్నాయి. చినుకు పడితే చిత్తడే.......! పట్టణంలో చిన్న వర్షం వస్తే చాలు వీధులన్నీ జలమయమే. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వరదనీరు మోకాళ్ళ లోతు వీధులలోకి, ప్రధాన రహదారి పైకి చేరి పారిశుధ్య లోపానికి కారణం అవుతున్నాయి. పట్టణంలో డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలు జరగటంతో ఈ దుస్థితి ఏర్పడింది. చర్యలు తీసుకోవాలనే చిత్తశుద్ధి అధికారులకు లేకుండా పోయిందని పట్టణ ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా నిరక్ష్య ధోరణిని విడనాడి బాధ్యతతో పట్టణ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసి సదరు పశువులను గోశాలకు తరలించాలంటున్నారు. దీంతోపాటు కోతుల, కుక్కల బెడదను నివారించాలని, పారిశుధ్య లోపాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతున్నారు.

## కోదాడ



## చిలుకూరులో రన్ పర్ యూనిటీ ర్యాలీ



*చిలుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవా*

జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా చిలుకూరు మండల పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు( రన్ పర్ యూనిటీ ) సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషిగా బిరుదు పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభాయ్ పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. సమైక్యత కోసం అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి

*చిలుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవా*



చ్తిలుకూరు మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలలో గత ఆరు సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని సీనియర్ మెట్ల సంఘం చిలుకూరు మండల అధ్యక్షుడు బానోతు ప్రసాద్ శుక్రవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరుతూ గతంలో జెడ్పి సీఈవో అప్పారావుకి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కొమ్ము బండ తండా నూతన గ్రామపంచాయతీగా ఎంపికైన దగ్గర నుండి ఉపాధి హామీ పనులు గ్రామంలో చేయిస్తున్నానని, అన్ని అర్హతలు ఉన్న తమను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని కోరారు.

## దెబ్బతిన్న కాజ్ వేతో రాకపోకలకు ఇబ్బంది

*నడిగూడెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

మండలంలోని రత్నవరం గ్రామ ప్రధాన రహదారిపై అలుగుపై నిర్మించిన కాజ్వే దెబ్బ తినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. తుఫాన్ ప్రభావానికి వరద తాకిడికి దెబ్బతింది. గతంలో కూడా కంకర తేలి గుంటలు పడడంతో తాత్కాలిక మరమ్మతులు జరిపించారు. తిరిగి వర్షాలకు యధాస్థితికి చేరింది. భారీ వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ కాజ్వే ద్వారా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షాలకు వంతెన దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కాజ్వే ద్వారా మండలంలోని తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రామాపురం, వల్లపురం, సిరిపురం, త్రిపురవరం, నారాయణపురం, రామచంద్రపురం ఇతర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రస్తుతము ధాన్యం సీజన్ కావడంతో వాహనాలు పెద్ద సంఖ్యలో వెళ్లి వస్తుంటాయి. కాజ్వే దెబ్బ తినడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మరమ్మతులు జరిపించి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ జయంతి వేడుకలు

*మునగాల ,అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయల లోసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి. ఎంపిడిఓ రమేష్ దీన్ దయల్ పాల్గొని వారుమాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ సమైక్యతను చాటుకోవాలన్నారు. ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు కృషి చేయడంతో నేడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని నిజాం పాలన నుంచి విముక్తి చేయడంలో పటేల్ చూపిధైర్య సాహసాలు స్ఫూర్తి ని నేటి యూత్ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం నుంచి స్థానిక గణపవరం క్రాస్ రోడ్డు వరకు రన్ ఫర్ యూనిటీ అనే నినాదంతో విద్యార్థులను చైతన్యపరిచారు. అనంతరం సమైక్యత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ న్యూ ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ కాంసాని కృష్ణమూర్తి ,సామాజిక కార్యకర్త గంధం సైదులు, రేపాల కార్యదర్శి బ్రహ్మారెడ్డియువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అధికారుల క్షేత్ర పర్యటన

*నడిగూడెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని 13 గ్రామాలలో వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రెండు రోజులుగా వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలిస్తున్నారు. శుక్రవారం మండలంలోని రామచంద్రపురం, చెన్నకేశవపురం, కరివిరాల, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో దెబ్బతిన్న వరి పైర్లను పరిశీలించి వివరాలు సేకరించారు. నేటితో సర్వే పూర్తవుతుందని మండల వ్యాప్తంగా ఎన్ని ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందో నివేదికలను అధికారులకు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా పత్తి పంట కూడా దెబ్బతిన్న నేపథ్యంలో వివరాలను సేకరిస్తున్నారు.

## యువ దినోత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలో నవంబర్ 7న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజనోత్సవాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. 15 నుండి 29 సంవత్సరాలలోపు వయస్సు కలిగి సూర్యాపేట జిల్లాకు చెందిన యువతకు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హత ఉంటుంది. జానపదా నృత్యం గ్రూప్, జానపద పాటలు గ్రూప్, కథా రచన, వ్యాసరచన, పెయింటింగ్, ఉపన్యాసం, కవిత్వం, ఇన్నోవేషన్ ట్రాక్ తదితర పోటీలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాల్గొని తలుచుకున్న యువతి యువకులు వారి వివరాలను నవంబర్ 4వ తేదీ లోపు కలెక్టరేట్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ 4 లోని జిల్లా యువజన క్రీడల శాఖల కార్యాలయంలో నేరుగా గాని సెల్ఫోన్ నెంబర్ 94900 23949 ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మూడు సంవత్సరాలుగా జాతీయస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొన్నవారు ప్రస్తుతము పాల్గొనేందుకు అర్హత లేదన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానము సాధించిన వారిని రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని జాతీయస్థాయిలో ఎంపిక చేసి వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో జరిగే యువజన ఉత్సవాలకు పంపనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులను కోరారు.

## జాతీయ సమైక్యత ర్యాలీ




*నడిగూడెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. నినాదాలు చేశారు. స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ పూని, 2కి.మీ.రన్ ను, ర్యాలీ జాతీయ గీతాలతో నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ షేక్. జాన్ పాషా,కర్నాటి శ్రీధర్ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోక్సోచట్టం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



పెద్దవూర అక్టోబర్ 31 ప్రభాత వార

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర విద్యార్థులకు పోక్సో చట్టం2012 పై విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ తరి రాము అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు శుక్రవారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్లో ఎల్ఈడి స్క్రీన్ పై పదవ తరగతి విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం వల్ల ఏర్పడే పరిణామాలు మరియు బాలికలపై శారీరకంగా మానసికంగా ఇబ్బంది కలిగించిన అసభ్యకరమైన వీడియోలు, ఫోటోలు, 18 సంవత్సరాల లోపు బాలికలపై అగత్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, పోక్సో చట్టాలు కఠినంగా శిక్షి స్తాయని వీడియో ద్వారా విద్యార్థులకు చూపించారు. .విద్యార్థులకు అదే విధంగా ఈ మధ్యకాలంలో నల్లగొండ జిల్లాలో విధించిన శిక్షలు లైవ్ గా చూయించారు. మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగినట్లు నిరూపితమై నల్గొండ జిల్లాలో విధించిన జైలుశిక్షలు ఒక కేసులో 10 సంవత్సరాలు, మరొక కేసులో 32 సంవత్సరాలు, ఇంకొక కేసులో 20 సంవత్సరాలు విధించిన కేసులని విద్యార్థులకు లైవ్ గా చూయించి తగు జాగ్రత్తలు తెలిపారు. బాలికలను సొంత చెల్లెలుగా భావించి సమాజంలో వారిని కూడా స్వేచ్ఛగా గౌరవంగా జీవించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని మండల విద్యాధికారి తరి రాములు తెలియజేశారు. విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్లో చూపించడానికి సహకరించిన కంప్యూటర్ ఆపరేటర్ గౌతమ్ ఉన్నారు. అదేవిధంగా సిగిరెట్ తాగటం వల్ల ఊపిరితిత్తులకు ఎలా ఇబ్బంది జరుగుతుందో వీడియో ద్వారా విద్యార్థులకు చూపించనైనది, అదేవిధంగా గంజాయి వల్ల మెదడు పైన ఎలాంటి హాని, ఇబ్బంది జరుగుతుందో ఆ మత్తులో ఎలాంటి తప్పులు చేస్తారో.. తప్పులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో విద్యార్థులకు వీడియోల ద్వారా చూపించి అవగాహన కల్పించారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం.



త్రిపురారం. అక్టోబర్ 31, ప్రభాతవార్త:.

భారత తొలి ఉప ప్రధాని, తొలి హోం శాఖ మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతి ఐక్యత దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాబు సాయి పేట క్రాస్ రోడ్ నుండి శివాలయం వరకు ర్యాలీతో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" సర్దార్!!150 కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉద్యోగులు, యువజన, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు, జాతీయ జెండాను చేత భూమి జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కైగూ రి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, సమాజం జాతీయ భావనతో కూడిన జాతీయ స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలకు యువత పాటుపడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో లౌకిక వాదాన్ని బలపరిచేలా జాతి సంఘ టితంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, భారా స మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ రామావత్ ర వినాయక్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# భూతల స్వర్గం.. పర్యాటకులకు కనువిందు చేస్తున్న ఎత్తిపోతల జలపాతం.



...హాలియా (నాగార్జునసాగర్ ) ప్రభాతవార్త అక్టోబర్ 31

ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరుగాంచినాగార్జునసాగర్ నుంచి మాచర్ల మార్గంలో 15 కి.మీ దూరంలో ఉన్న ఎత్తిపోతల జలపాతం పర్యాటకులను కనువిందు చేస్తుంది. సహజ సిద్ధంగా ఏర్పడిన ఈ జలపాతం 70 అడుగుల ఎత్తైన జలపాతం. కృష్ణానది ఉపనది అయిన నాగు లేరు, చంద్రవంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జలపాతం. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు.. పాల నురగల జలపాతాలు.. ఊహించుకుంటనే ఎంత బాగుందో కదా. వర్షాలు పడితే చాలు జలపాతాల అందాలను చూస్తూ ఎంత సమయమైనా అక్కడే ఉండిపోవాలి అనిపిస్తుంది. ఆ అందాలు ఇప్పుడు ఎక్కడో కాదు మన తెలంగాణ రాష్ట్రం సరిహద్దు ప్రాంతమైన నాగార్జునసాగర్ సమీపాన కూతవేటు దూరంలో ఆంధ్ర రాష్ట్రంలోనీ !!దర్శనమిస్తున్నాయి.!!ఎగువ ప్రాంతాలలో భారీగా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు పొంగి పొర్లుతున్నాయి.గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతంలో భారీగా వర్షం పడటంతో ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. దీంతో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తోంది. ఎత్తిపోతల జలపాతం నయాగరా అందాలను తలపిస్తోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఎత్తిపోతలకు నీటి ప్రవాహం మొదలైంది. మట్టితో కూడిన ఎర్ర నీరు అంత ఎత్తైన కొండల నుంచి కిందకు పడుతుండటంతో పర్యాటకులు ఎత్తిపోతలను చూసేందుకు క్యూ కడుతున్నారు. రెండు నెలలు ఆలస్యంగా వరద నీరు ఎత్తిపోతలకు చేరుకుంది.అటు సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునుడి కొండ, మ్యూజియంను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు ఎత్తిపోతల వద్దకు ఎట్టకేలకు నీరు చేరడంతో రెండు రాష్ట్రాల్లోని పర్యావరణ ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ జలపాతం సుమారు 3 కి.మీ మేర ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది. పక్కనే ఉన్న కొండపై నుంచి ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఒక వ్యూ పాయింట్ ఏర్పాటు చేసింది.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





·హాలియా (తిరుమలగిరి సాగర్ )అక్టోబర్ 31. ప్రభాతవార్త :

శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరుమల గిరి సాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించ వచ్చని విద్యార్థినిలకు సూచించారు. ఇందుకుగాను రెగ్యులర్ గా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, ా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలిం చారు.ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెం డెన్స్ పరిశీలించారు. ా ఉపాధ్యాయులతో వ ా ట్లా డ ు త ా రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానం లో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ తహసీల్దార్ అనీల్ ప్రిన్సిపల్ కవిత, తదితరులు ఉన్నారు




## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

త్రిపురారం అక్టోబర్ 31 ప్రభా తవార్త.



మొంథా తుఫాన్ లో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతు సమాఖ్య నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక రైతు వేదికలో త్రిపురారం క్ల స్టర్ ఏఈఓ సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఆమె తో కలిసి మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే తరుణంలో తుఫాన్ వల్ల పంట నేలకొరిగిన పొలాలతోపాటు మొలకెత్తిన ధాన్యం పరిహారం కొరకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటించి నష్టఅం చనాలను రూపొందించుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి రూ 30000/ల నష్టపరిహారాన్ని అందించాలన్నారు. పాకాల వర్షాలతో అపారంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని ఇన్ ఫు ట్ సబ్సిడీని అందించాలన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ జయంతి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 31:



సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని హాలియాలో ఘనంగా నిర్వహించారు. సిఐ సతీష్ రెడ్డి జెండా ఊపి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. సర్దార్ పటేల్ భారత ఏకీకరణకు ప్రాణం అర్పించిన మహానేత అని, ఆయన స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ సమైక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రశాంత్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దవూర,పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన ఎస్పీ

పవార్పెద్దవూర అక్టోబర్ 31 ప్రభాతవా



..పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు . స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేశారు. స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని ,నేర నియంత్రణ దొంగతనాల నివారకు సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సిఐ శ్రీను నాయక్ పెద్దవూర యస్ఐ ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



*కొండమల్లేపల్లి,31అక్టోబర్,ప్రభాతవార్త:*
అవినీతిని అరికడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని,అందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం స్థానిక శ్రీ క్రాంతి జూనియర్,డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై అవగాహన కలిగించారు.అనంతరం అవినీతి నిర్మూలనకు అందించే సూచనలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బ్యాంకులు అందిస్తున్న వివిద రకాల సేవలను గురించి వివరించారు.పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ గంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ల అశోక్,బ్యాంక్ సిబ్బంది సతీష్‌కుమార్,కళాశాల ఏవో యర్రమాద గోవర్ధన్‌రెడ్డి,అధ్యాపకులు చిన్నానాయక్,శేఖర్,కృష్ణ,బచ్చయ్య,నరేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



*నాంపల్లి,31అక్టోబర్,ప్రభాతవార్త:*
సీజనల్ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆయన నాంపల్లి మండలంలోని పిహెచ్‌సిని ఆకస్మికంగం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆసుపత్రి వైద్యాధికారి డా.భవాని సాగర్,డా.తరుణ్‌లను అడిగి తెలుసుకున్నారు.సీజన్ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట డిప్యూటి డిఎంహెచ్‌ఓ డా.కళ్యాణ చక్రవర్తి,వైద్యులు రవి,కృష్ణకుమారి, ఆసుపత్రి సూపర్వైజర్‌లు,ఎంఎల్‌హెచ్‌పిలు,ఏఎన్ఎంలు,ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

## రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి: జిల్లా కలెక్టర్



*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 31:*
రైతులు వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. శుక్రవారం అనుముల మండలం రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17!! తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ధర్మయుద్ధ సభ కరపత్ర ఆవిష్కరణ




*చండూరు,31అక్టోబర్,ప్రభాతవార్త:*
బిసి,ఎస్సీ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార జేఏసి ఆధ్వర్యంలో నవంబర్ 9న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే ధర్మ యుద్ధ సభను జయప్రదం చేయాలని జేఏసి జిల్లా కన్వీనర్ రాఘవేంద్రయాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణలో 90మంది ఉన్న బిసి,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు విద్య,ఉపాధి,భూమి వైద్యం అందుబాటులో లేదని,రాజకీయాల్లో స్థానంలేదని అన్నారు. రాష్ట్రంలో అణగారినవర్గాల రాజ్యాధికారం కోసం సామాజిక న్యాయంకోసం బిసి,ఎస్సీ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార జేఏసి ఆధ్వర్యంలో జరుగు ధర్మ యుద్ధ సభకు విద్యావంతులు,మేధావులు,ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసి జిల్లా నాయకులు రాంబాబు,శీను,లింగయ్య,చండూరు మండల నాయకులు ఇరిగి శంకర్,దామర శ్రీశైలం,బుషిపాక రాజేష్,సుమన్,వెంకటేష్,ఆడపు శంకర్,రాజకుమార్, తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



*చండూరు రూరల్,31అక్టోబర్,ప్రభాతవార్త:*
మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండలంలోగల బంగారుగడ్డ గ్రామంలో ఆందిరాగాంధీ విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం,కాంగ్రెస్‌పార్టీ నాయకులు గండూరి జనార్ధన్,కల్లెట్ల మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం




*చండూరు రూరల్,31అక్టోబర్,ప్రభాతవార్త:*
జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యదినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క ఐక్యతతో ఉండాలని,వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ ప్రజలందరూ ఐక్యతతో ముందుకు నడవాలని సూచించారు.ఈ ర్యాలీలో డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులతోపాటు యువకులు,వాకర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింగ్ వెంకన్న,పోలీస్ సిబ్బంది,కళాశాల ప్రిన్సిపాల్ విల్సన్ ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి



*చండూరు రూరల్,31అక్టోబర్,ప్రభాతవార్త:*
రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని డిసిసిబి డైరెక్టర్ ,రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న అన్నారు.శుక్రవారం చండూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో కస్తాల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో శ్రీదేవితో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ 17శాతం మించకుండా వడ్లను తూర్పారబట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు.ఏ గ్రేడ్‌కు 2389 రూపాయలు,బి గ్రేడ్‌కు 2369 రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు.దళారులకు అమ్మి మోసపోకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని సూచించారు.రైతులు వడ్లను కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు తమఆధార్‌కార్డుకి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకుని ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాదగిరి,తహసీల్దార్ చంద్రశేఖర్,ఏవో చంద్రిక,ఏఈవో భార్గవి,సంఘం డైరెక్టర్‌లు కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు,డోలె నర్సాజి,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు,సహకారసంఘం కార్యదర్శి పాల్వాయి అమరేందర్‌రెడ్డి, సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి




*కొండమల్లేపల్లి,31అక్టోబర్,ప్రభాతవార్త:*
ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ 1920లో ఏఐటియుసి ఆవిర్భవించి 106 సంవత్సరాల సుదీర్ఘ పోరాటా చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం అని,కార్మికుల హక్కులకోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి యూనియన్ హక్కు చట్టాన్ని సాధించకోవడం జరిగిందని అన్నారు.కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల పొట్ట కొట్టే నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని,వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత కల్పించాలని,సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు,ఏఐటియుసి నాయకులు అలముని మల్లయ్య,మండల కార్యదర్శి వెంకటయ్య,కల్లు చరణ్‌రెడ్డి,రమావత్ సోములు,రమావత్ బాలు,లచ్చయ్య,రమావత్ నాను,సోముల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*.యాదగిరిగుట్ట, అక్టోబర్, 31,ప్రభాతవార్త:*

ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఆవిర్భావ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు పాల్గొని జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఉద్యమించి అనేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు అండగా నిలిచిన జెండా ఏఐటియుసి అని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సుదీర్ఘ పోరాటాలు చేసి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను,కార్మిక చట్టాలను, హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వ రంగ సమస్యలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే రైల్వే,బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి,బ్యాంక్,విమానయానం ఇతర ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే ప్రయత్నం చేస్తున్నాడని. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మనమంతా సంగటితమై ఉద్యమాలు చేసి కాపాడుకోవాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీ బొంబాయిలో కార్మికుల హక్కుల పరిరక్షణకై ఆవిర్భవించిన నాయకులు నాటి స్వతంత్ర ఉద్యమంలో కార్మికులను భాగస్వాములు చేయడమే కాకుండా అనేక హక్కుల కోసం పోరాడి కార్మికుల చట్టాలను తీసుకొచ్చిన ఏకైక పెద్ద సంఘం ఏఐటియుసి అని అన్నారు.ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ బండి జంగమ్మ,పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్.మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఎఐటియుసి మండల కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గసభ్యురాలు మునుకుట్ల నర్సమ్మ,కార్మిక సంఘాల నాయకులు కళ్లెం సిద్ధులు, స్వామి,చందు నాయక్,ఇస్తారి, శ్రీను,నాగరాజు,శంకర్, వీరమణి,అండాలు,కళమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారికి సాంప్రదాయంగా ఊంజలి సేవ



*యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :*

ఆండాళ్ అమ్మవారికి ఊంజలి సేవా కార్యక్రమం సాంప్రదాయంగా నిర్వహించారు. మొక్కు పుణ్య దంపతులచే ఈ కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఆలయ త్రి వీధిలో సేవలో పాల్గొన్నారు. అనంతరం అద్దాల మంటపంలో అమ్మవారిని వేంచేసి ప్రత్యేక ఊయలలో మంత్రచారణలతో కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అర్చక బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శుక్రవారం దేవస్థానానికి వివిధ కైంకర్యాల ద్వారా 17,82,669 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

*మోటకొండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట గ్రామంలో జరిగింది. వివరాలు ఎలా ఉన్నాయి గ్రామస్తులు,పోలీసుల కథనం ప్రకారం వివరాలలోకి వెలితే మండలంలోని నాంచా రిపేట లో మహమ్మద్ కరీం అనే వ్యక్తి తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బాగంగా విద్యుత్ వైర్లు సరిచే స్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి



చావుబ్రతు కుల మద్య కొట్టుమిట్టాడుతున్న సందర్బంలో అంబులెన్స్ లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించిగా మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఒక బార్య, పాప,బాబు ఉన్నారు చాలా పేదరికంలో ఉన్న మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని గ్రామస్తులు తెలిపారు


## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం




*ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవా*

స్తర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ ఐక్యత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ వినయ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ గా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు టు కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ భారతదేశ సమగ్రత, ఐక్యత కోసం తన జీవితాన్ని అర్పించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిజమైన దేశభక్తుడు, ఉక్కు మనిషి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ చెంద్రశేఖర్, నవీన్, రైటర్ కిరణ్ కుమార్, మనోజ్,నాయకులు అరె పాండు, గడ్డమిది నరేష్, టీంకు,విద్యార్థులు సాయి తేజ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



*మోటకొండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

మండల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో మండల అధ్యక్షులు య్నెల్లల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనం తరం వారు మాట్లాడుతూ వజ్ర సంకల్పంతో దేశాన్ని ముక్కలు కాకుండా సంస్థానాలన్నీ ఒక్కటిగా దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి ఆటంకాలెన్ని ఎదురైనా తన వాళ్ళే తనకు పెను సవాళ్ళు విసిరినా దేశం కోసమే పని చేసిన ప్రజల మనిషి,నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించిన ధీరుడు,దేశంలో 550కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఉక్కు మనిషి,సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు ఈ కార్యక్రమంలో తండ కృష్ణ గాజుల బాలరాజు, మల్గ అశోక్, పేర బోయిన నరేష్, ఆలేటి నాగరాజు, జివిలికపల్లి శ్రీను, దేవరకొండ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

*తుర్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాత వా*



మ్తాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మమత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జివిలికపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మాజీ సర్పంచ్ సోముల వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు సోన్నాయిల రఘు ,బీసీ సెల్ నాయకులు రామగోని వెంకటేష్, పనగట్ల సుదర్శన్, పసుల సత్యనారాయణ, ఇందిరానగర్ కనకయ్య, రాజాలు, హనుమంతు నాయక్, బాలు నాయక్ , పలుగుల జనార్ధన్, పలుగుల శ్రీనివాస్, అమరేందర్, చాడ కరుణాకర్ రెడ్డి, బోయిని కొండల్, రత్నాల చంద్రశేఖర్, పాల్గొన్నారు

## జాతీయ సమైక్య పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి.




*యాదగిరిగుట్ట , అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

జాతీయ సమైక్యత పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్బంగా యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో 2కే రన్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ భాస్కర్, స్ఐ సుధాకర్,పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని, యాదగిరిగుట్ట లో ఆహ్లాద్దకరంగా 2కే రన్ లో పాల్గొన్నార.

## ఏఐటీయూసీ తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం



*రాజాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

కార్మికుల సమస్యలు కేవలం ఏఐటియుసి ద్వారానే పరిష్కారం అవుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షురాలు హేమలత అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఏఐటీయూసీ 106వ, ఆవిర్భావ వేడుకలు జరిగిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ల బిక్షపతి, శ్రీశైలం, మల్లేష్, చంద్రయ్య, సత్తయ్య, రామకృష్ణారెడ్డి, ఇంజ బబ్లు, ఇంజ హరి, వేల్పుల సంజయ్, ఇంజ పవన్ లు పాల్గొన్నారు.

## డిఆర్డిఎల్ ల్యాబ్ డైరెక్టర్ గా అంకతి రాజు.

### .. మొదటిసారిగా తెలంగాణ వ్యక్తికి దక్కిన గౌరవం

*..... రాజాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

రాజపేట మండల కేంద్రానికి చెందిన అంకతి రాజు హైదరాబాద్ డిఆర్డిఎల్ ల్యాబ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్, డిఆర్డిఎల్ అధికారి లు అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన అంకతిరాజు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి రాజపేటలోని




ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి, తెలంగాణ రాష్ట్రంలోనే ఎవరికి దక్కని అరుదైన గౌరవం పొందారు. దీంతో రాజపేట పట్టణ మండల ప్రజలు అన్ని పార్టీల నాయకులు, పెరిక కుల సంఘం అంకతి రాజును ప్రత్యేకంగా అభినందించారు.

## కుర్రారం చెరువు కట్టకు బుంగ.

### .... ఆందోళన చెందుతున్న గ్రామస్తులు రైతులు.

*... రాజపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

రాజాపేట మండలం కుర్రారం చెరువు కట్టకు బుంగ పడింది. పరిసర రైతులు ఇట్టి విషయాన్ని శుక్రవారం సాయంత్రం గమనించారు. దీంతో ఆందోళన చెందుతున్న రైతులు ప్రజలు ఐబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం చెరువు కట్టకు వద్దకు రైతులందరూ వచ్చి బుంగను పూడ్చేయాలని సోషల్ మీడియా ద్వారా ఫోన్లో ద్వారా ప్రచారం చేశారు. 15 సంవత్సరాల క్రితం ఇదే తీర్లో



చెరువు కట్ట కు బుంగపడి కట్ట తెగిపోవడంతో చెరువులోని నీరంతా పల్లపు ప్రాంతానికి వెళ్లడం అనేక ఆస్తి నష్టం జరిగింది. నియోజకవర్గంలోనే అతిపెద్ద అయిన కుర్రారం చెరువు నీటితో పూర్తిగా నిండి అలుగు పారుతుండడంతో రైతులు కట్ట పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నారు.

## అధిక వర్షాలు,తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

నూతనకల్.. అక్టోబర్ 31 (ప్రభాతవార్త).

.ఇటీవల కాలంలో అధికంగా వర్షాలు కురవడం వలన,గత మూడు రోజులుగా మొంథా తుఫాను వలన ఎడతెరపిలేని వర్షాలు కురిసి మండలంలో విపరీతంగా పత్తి,వరి పంటలకు నష్టం జరిగిందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో పంట పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎ ఐ కె ఎమ్ ఎస్) జిల్లా నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య లు పాల్గొని మాట్లాడుతూ అటు సూర్యాపేట జిల్లాలో ఇటు మండలంలో విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు.పత్తి,వరి మొలకలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొలకలు వచ్చి నల్లబారుతుందన్నారు.పత్తి కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు.వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు.అధిక వర్షాల వలన నీరు నిలవడంతో కాయ పుచ్చుపడి పోవడంతో పాటు,ఊటబెట్టి మొక్కలు చచ్చిపోతున్నాయన్నారు. గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ లు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.తడిసిన పత్తి,వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు.మధ్య దళారీ దోపిడీని అరికట్టాలన్నారు.అన్ని మండలాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో (ఐఎఫ్టియు) జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, అఖిలభారత రైతుకూలీ సంఘం(ఎఐకె ఎంఎస్)మండల నాయకులు ముండ్ల మల్లయ్య,పులుసు రాములు, జటంగి సైదులు,ఉప్పుల మహేష్, కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 31, (ప్రభాతవార్త):

ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కోల కరుణాకర్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు చేయూతను అందించడానికి గత కొన్నేళ్ళుగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని చేప పిల్లల పంపిణీ లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ పథకంలో 80. 100ఎంఎం చేప పిల్లలకు ధర ఒక రూపాయి1.50 పైసలు 35 40 ఎంఎం చేప పిల్లలకు ధర రూపాయలు 50 పైసలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకంలో చేప పిల్లలు నాణ్యత బాగుంటుందని మత్స్యకారులు, మత్స్య సొసైటీ అకౌంట్లో డబ్బులు జమ చేస్తే కాంటాక్టు మాత్రం వారికి నచ్చిన చేప పిల్లలు తెచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చేప పిల్లల నాణ్యత కు సంబంధించి గ్రేడ్ లైన్స్ విడల చేసి చాప పిల్లల పంపిణీ పై మోనిటరింగ్ చేస్తూ మత్స్యకారులను ఆదుకోవాలని లేనిపక్షంలో మత్స్యకారులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. కొన్నేళ్లుగా మత్స్యకారుల అకౌంట్లో చేపపిల్లల బదులు డబ్బులు వేస్తే నాణ్యత గల చేప పిల్ల తీసుకుంటామని మత్స్యకారులు ఎన్నోసార్లు చెప్పినా కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రభుత్వం ఇప్పటికైనా టెండర్ల విధానం మానుకొని ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని మత్స్యకారుల సొసైటీ అకౌంట్లోకి డబ్బులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాయిని మనోహర్, మహేషు, గణేశు, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సీతారామారావు

జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 31 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం అడివెంల రామన్నగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన వంట కొనుగోలు కేంద్రాలను నేడు అదనపు కలెక్టర్ సీతారామారావు గారు సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు తడిసిన ధాన్యాన్ని తగిన విధంగా ఎండబెట్టి కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగాలని ఆయన సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో గోపి, వ్యవసాయ అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అధికారులు పంట కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సౌకర్యాలు అందించాలన్నారు.

## రోడ్డు కల్వర్ట్ ల తనిఖీ

నూతనకల్.. అక్టోబర్ 31 ప్రభాతవార్త.



.మండల కేంద్రం నుండి యడవల్లి వరకు గల రోడ్డు కల్వర్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీ చేయడం జరిగిందని ఎంపీడీ వో సునీత తెలిపారు.దానికి సంబంధించిన ఎస్టిమేషన్స్ ను రెడీ చేసి జిల్లా అధికారులకు పంపించనున్నట్లు వారు తెలిపారు.అలాగే నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి ఈ పి ఆర్ మాధవి, డి ఈ పి ఆర్ లింగ్యా నాయక్, ఏఈ పీఆర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ దామన్నకు జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నేతల ఘన నివాళి

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 31 (ప్రభాత వార్త)

:సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యుల ఆదేశానుసారం, దివంగత నేత, మాజీ మంత్రివర్యులు, గిరిజన రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి ముద్దుబిడ్డ, సూర్యాపేటనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గౌరవ శ్రీ టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి నెల మాశిక శ్రద్ధ కార్యక్రమం నేడు తుంగతుర్తిలోని ఆయన నివాసంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జాజిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ తరఫున యువ నాయకుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు హాజరై, దివంగత నేత దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ !! టైగర్ దామన్న గారు ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నిజమైన ప్రజానాయకుడు. ఆయన ఆశయాలు, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మనం పార్టీని బలపరచగలం. ఆయనకు ఇదే నిజమైన నివాళి" అని అన్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నజీర్ గౌడ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు బొర్ర గిరిబాబు, మండల యువ నాయకులు బొరోజు ఉపేందర్, కుంభం సత్తయ్య, ఆకారపు శ్రీనివాస్, పసుపులేటి సందీప్, మామిడి అనిల్, కామగాని మధు, కుంభం రవి, రేగటి సురేష్, బూడిద అశోక్, మెడబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ"దామోదర్ రెడ్డి గారు కేవలం ఒక రాజకీయ నేత మాత్రమే కాదు, సేవా భావం కలిగిన మానవతావాది. తుంగతుర్తి నుండి సూర్యాపేట వరకు ప్రతి గ్రామంలో ఆయన సేవలు ముద్రవేశాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, వందలాది కార్యకర్తలు పాల్గొని టైగర్ దామన్నకు ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమం అంతటా గంభీర వాతావరణం నెలకొంది. చివరగా పాల్గొన్న అందరూ ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా కృషి చేయాలని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



నాగారం అక్టోబర్ 31 ప్రభాత వార్త.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం పోలీసుల అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు యువత యువకులు, విద్యార్థులతో కలిసి ఘనంగా 2 కే రన్ ఫర్ యూనిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ హరి కిషోర్ శర్మ సీఐ నరసింహారావు ఇరువురు మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి తగ్గిందని ఆయనను కొనియాడారు దేశ సమగ్రతను భద్రతను ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకన్న శేఖర్ గ్రామస్తులు కన్నెబోయిన వెంకట బిక్షం బయ్యం వెంకన్న ఆకుల ప్రతాప్ ఎల మ కంటి సోమన్న తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ . చాంద్ కళాశాల జాతీయ ఏక్తాదివస్ ప్రతిజ్ఞ మరియు టూ కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ దేశ సమైక్యత కోసం కృషి చేయాలని తెలిపారు. మన దేశ ముఖ్య లక్ష్యం భిన్నత్వంలో ఏకత్వం అని, జాతీయ సమైక్యత వల్లనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఎస్సై నాగరాజు

నూతనకల్... అక్టోబర్ 31 ప్రభాతవార్త.



.జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు...

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు.

తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశం కోసం ఎన్నో సంఘ సంస్కరణలు చేసిన ఘనత ఇందిరాగాంధీని అన్నారు అలాంటి మహనీయురాలి అడుగుజాడలో నడవాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ కందుకూరి లక్ష్మయ్య పత్తేపురం సుధాకర్ రామ గౌడు సుధాకర్ వంగాల దానయ్య మూల రవీందర్ రెడ్డి బర్ల సోమ నరసయ్య గజ్జి లింగన్న నరసింహా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు






## అండర్ పాస్ బ్రిడ్జిలో నీటిని వెంటనే తొలగించాలని ధర్నా



రామన్నపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్తా

మన్నపేట పరిధిలోని కొమ్మాయిగూడెం, సిరిపురం రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద వర్షం మూలంగా నిలిచిపోయిన నీటిని తొలగించి విద్యార్థుల, ఆయా గ్రామాల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. సి.పి.ఎం, ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం సంబంధిత అధికారి పీ.డబ్ల్యూ కృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే అధికారులు ముందు చూపు లేకుండా అండర్పాస్ వే నిర్మాణం చేయడంతో వర్షాలు పడిన ప్రతిసారి నీళ్లు నిలిచిపోయి నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత రెండు రోజులుగా వడ్ల లారీ మధ్యలోనే ఆగిపోయి రాకపోకలకు అడ్డుగా ఉండిపోయిందని, స్థానిక మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు బస్సులు రాక తల్లిదండ్రులు ప్రతినిత్యం చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. దీని మూలంగా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, రైతులు పండించిన పంట కనీస మార్కెట్ కు చేర్చలేకపోతున్నారని. నిత్యం మండల కేంద్రానికి చౌటుప్పల్ కు వెళ్లే ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేకసార్లు విన్నవించినా రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదని, తమ రైళ్లకు 10 నిమిషాలు అంతరాయం కలిగిన వెంటనే స్పందించే రైల్వే అధికారులు గత పది రోజులుగా ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే 7 హెచ్.పి మోటారుతో నీటిని తొలగించి ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాకు స్పందించిన రైల్వే అధికారులు సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని, సమస్య తీవ్రతను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, అప్పం సురేందర్, నాగటి లక్ష్మణ్, ఆకిటి శ్రీను, ఉన్న దత్తాద్రి, కుమారస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త



:మండలంలోని కొండమడుగు గ్రామంలో భారతరత్న, దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కొండమడుగు గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, పెంటపోయిన రాము, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ఎరుపుల ప్రేమ్ రాజు, కడెం పెద్ద ఐలయ్య, పెంటపోయిన వేణు, పల్లెపాటి మల్లేష్, భువనగిరి శ్రీను తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్యాదాద్రి

భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బంధారపు లింగస్వామి అధ్యక్షతన ఉక్కుమనిషి, భారతరత్న ,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో ఘనంగా కార్యక్రమం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ లు హాజరై, పటేల్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో ఐక్యత మార్చ్" నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ గారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గ భారత ఐక్యతకు ప్రతీకన ని,ఆయన ఆపరేషన్ పోలో" ద్వారా నిజాం పాలనకు ముగింపు పలికి తెలంగాణకు స్వేచ్ఛ వాయువులు అందించారన్నా రు. దేశంలోని 562 సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసి సుస్థిర జాతి నిర్మాణానికి బాటలు వేశారని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ నాయకుడు, భారతదేశపు తొలి ఉప ప్రధానమంత్రి హోం మంత్రిగా సేవలందించారు. ఆయన క్రమశిక్షణ, సేవాభావం నేటి యువతకు ఆదర్శం కావాలని, పటేల్ స్ఫూర్తితో ప్రతి యువకుడు దేశ నిర్మాణంలో భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్ , దాసరి మల్లేశం ,కాదురి అచ్చయ్య, మాయ దశరథ, గూడూరు నరోత్తం రెడ్డి, పాదరాజు ఉమాశంకరరావు, పట్నం శ్రీనివాస్, వేముల నరేష్, మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, లక్షీ ్మనారాయణ, కోటేష్, మహమ్మద్, సదానందం గౌడ్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, వినోద్ జాదవ్, సత్యనారాయణ, గంగేష్, కుమారస్వామి, సతీష్, శేఖర్ రెడ్డి, శ్రీను, పాండు, క్రాంతి, రమేష్, సిద్దులు, మల్లికార్జున్, బాలశంకర్, రాజు, ప్రవీణ్, వంశీ, ఉషాకిరణ్, అలాగే కో కన్వీనర్లు బురుగు శేఖర్ రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని 2కి రన్

భువనగిరి రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల దినోత్సవా లలో భాగంగా నేషనల్ యూనిటీ డేను పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి అక్షాంశ్ యాదవ్ ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు డిసిపి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఏ ఎస్ పి రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతర పోరాటం

భువనగిరి రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :

భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, నాటి నుండి నేటి వరకు నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ దేశంలో అనేక చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ అన్నారు.శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భువనగిరి జిల్లా కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి ఆసుపత్రి,సివిల్ సప్లై హమాలి యూనియన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారుఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వల్దస్ నరసింహ, ముంతాజ్ బేగం, గుర్రాల శ్రీను, కొత్త కృష్ణ, మరిపల్లి సాయి, బాగుల వసంత, బోయిని బిక్షపతి, భూపాల్ రెడ్డి, గణేష్, పాండు, మైసయ్య, జహంగీర్, విజయలక్షి ్మ, నిర్మల, స్వామి, సంధ్య, లక్షి ్మ, జగన్, సత్యనారాయణ, అండాలు, బసవయ్య,పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



గుండాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త


:భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ జాతీయ సమైక్యత, ఐకమత్యం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎల్లయ్య, ఎర్ర గొల్ల నరసింహ, సింగారం సోమరాజు, గంగాపురం బూత్ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, నూనెగూడెం బూత్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు ఎండి వజీర్, లగ్గాని యాదగిరి తదితరులుపాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా అత్యధిక కేసులు పరిష్కరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ ను నవంబర్ 15న నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు,ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు తెలిపారు. శుక్రవారం పోలీసులు, న్యాయవాదులు, ఏపీపీవోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ప్రత్యేకంగా చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులను పరిష్కరించె విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి యం.ఉషశ్రీ పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



## ఐక్యతను చాటేందుకే జాతీయ ఐక్యత దినోత్సవం

### డీఎస్పీ రాజశేఖర్ రాజు

*మిర్యాలగూడ. అక్టోబర్ 31, ప్రభాతవార్త:.*

ఐక్యతను చాటెందుకే ఏక్తా దివాస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కే.రాజశేఖర్ రాజు అన్నారు. భారత తొలి ఉప ప్రధాని, తొలి హోం శాఖ మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతి ఐక్యత దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి "రన్ ఫర్ యూనిటీ" సర్దార్!!150 పేరుతో 2కే రన్ కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉద్యోగులు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించారు. సాగర్ ప్ర ధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. జాతీయ జెండాను చేత భూమి జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత, సమాజం జాతీయ భావనతో కూడిన జాతీయ స్ఫూర్తి ఆయనకలిగి ఉండాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలకు యువత పాటుపడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో లౌకిక వాదాన్ని బలపరిచేలా జాతి




సంఘ టితంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు నాగభూషణరావు, సోమ నరసయ్య, ఎస్సైలు రాంబాబు సైదిరెడ్డి, రైటర్లు రాజా రామ్ నాయక్, వీరబాబు,నరసింహ, గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం అవంతిపురం లోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులచే మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్యల ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములునాయక్, రైటర్ సైదా నాయక్,శ్రీనివాస్, కానిస్టేబుళ్లు మహేష్, అరుణ, ఉష, నాగయ్య, సైదులు. కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా..

### పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



*మిర్యాలగూడ. అక్టోబర్ 31 ప్రభాతవార్త*

అకాల వర్షాలతో రైతులు నట్టేట మునిగి ఆందోళన చెందుతుంటే రైతుల గోసను పాలకులు పట్టుకొచ్చుకోవడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేలకొరిగిన గింజలు రాలిపోయిన వరి మొక్కలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తుఫాను కారణంగా లక్షలాది ఎకరాలు పంట నష్టం వాటిలిందని, నల్గొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంటలు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో నాశనమైందని, అన్న దాతలు ఆందోళన చెందుతున్నారని, రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టి పెట్టడం సరైనది కాదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అందరూ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్న కన్నీస ఓదార్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయం కోసం పాకులాడుతున్నారని ధ్వజ మెత్తరు. ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన వివరాలను సేకరించి రైతులకు ఎకరానికి 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ్ర, నాయకులు పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, గాయం వీరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దయానంద్, అరుణ, కోటి రెడ్డి, చౌగాని వెంకన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యం,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి గ్రామంలో పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 31 (ప్రభాత వార్త)*

:జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామంలో యన్ డి సి ఎం స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట కొనుగోలు కేంద్రం (పి పి సి)ను నేడు అధికారుల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో గోపి, ఏపీఎం రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరబోయిన సైదులు పాల్గొన్నారు. అధికారులు రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టి సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు భైరబోయిన మహారాజ్, మామిడి శ్రీను, కోమారి నరేష్ పాల్గొని రైతులకు సహకారం అందించాలని కోరారు. వారు మాట్లాడుతూ !!"రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ధాన్యం తడిసి నష్టం వాటిల్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి" అని అన్నారు.గ్రామస్థులు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పంట కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

*గుండాల, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

:భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ జాతీయ సమైక్యత, ఐకమత్యం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎల్లయ్య, ఎర్ర గొల్ల నరసింహ, సింగారం సోమరాజు, గంగాపురం బూత్ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, నూనెగూడెం బూత్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు ఎండి వజీర్, లగ్గాని యాదగిరి తదితరులుపాల్గొన్నారు.

## వైద్యరంగంపై ఏర్పాటు చేసే మెడికల్ ఎగ్జిబిషన్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*



నవంబర్ మూడు,నాలుగు తేదీలలో సూర్యాపేట మెడికల్ కళాశాలలో నిర్వహించే మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఈ మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సూర్యాపేటలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు హాజరుకావాలని ఆమె ఆహ్వానించారు. మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ కొత్తపల్లి లు హాజరవుతారని ఆమె వెల్లడించారు. నవంబర్ సోమవారం,మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ వర్క్ షాపులు, ప్రాథమిక చికిత్స, సూచరింగ్, శరీర నిర్మాణ నమూనాలపై శిక్షణ, క్లినికల్ ప్రదర్శనలు, వివిధ వైద్య విభాగాలైన సర్జరీ, అనాటమీ, ఫాథాలజీ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన ఉంటాయని తెలిపారు. దీంతోపాటు వైద్య రంగాల నిపుణుల ఉపన్యాసాలు, సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లతో ముఖాముఖి ఉంటుందన్నారు. అంతేకాకుండా వివిధ ల్యాబ్ ల సందర్శన, అధునాతన ప్రయోగశాలలు, మ్యూజియం పరిశీలన ఉంటుందని చెప్పారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కొరకు నీట్, యూజీ పరీక్షల కోసం ప్రిపేర్ అయ్యే విధానం, వైద్య విద్య కెరీర్ అవకాశాలపై మార్గదర్శకత్వం ఉంటుందని వివరించారు. వైద్య రంగం గురించి విపులంగా, వివరంగా తెలుసుకునే సదవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 6300 177 677 నెంబర్ లో సంప్రదించాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గాయం ఉపేందర్ రెడ్డి

*మిర్యాలగూడ. అక్టోబర్ 31 ప్రభాకర్ వార్త*



మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వడ్డెబోయిన వెంకటయ్య కుటుంబాన్ని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ జిట్టబోయిన వెంకన్న,అప్పనబోయిన పురుషోత్తం దుండిగాల వెంకటయ్య, వడ్డబోయిన రాములు, పొదిలబలరాం ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సురేష్, నగేష్ దేవరకొండ శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పరంగా పిల్లల దత్తత సులభం

*మిర్యాలగూడ, అక్టోబర్ 31 ప్రభాత వార్త*




ప్రభుత్వ పరంగా పిల్లల దత్తత చాల సులభమని, చట్టబద్ధత ఉంటుందని మిర్యాలగూడ అర్బన్ సి డి పి ఓ ఆర్ మమత అన్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ పరిధి సీతారాంపురం సెక్టార్ లోని నందిపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో ఆమె పిల్లల దత్తత గురించి వివరించారు. ఇప్పుడు దత్తత అనేది ప్రభుత్వ పరంగా చాలా సులభమని, ప్రభుత్వమే చట్టబద్ధ దత్తత ఇస్తుందన్నారు. అదే విధంగా అంగన్వాడీ టీచర్స్ తమ పరిధిలోని లబ్ధిదారులను ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు నిర్వహించి మొదటి సారి పాప ఉండి రెండవసారి, మూడవ సారి గర్భిణీలుగా ఉన్న వారి పిల్లలపైన నిరంతర పర్యవేక్షణ, అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా ప్రస్తుత అంగన్వాడీ కేంద్రం నుండి వేరే చోటుకి వెళ్లే గర్భిణీలను, వేరే దగ్గర రిజిస్ట్రేషన్ అయ్యే టీచర్ల ద్వారా లబ్ధిదారుల పర్యవేక్షణ కలిగి ఉండాలని వివరించారు. అదే విధంగా అక్రమ దత్తత, శిశువిక్రయాలు, లింగ నిర్ధారణ తదితర చర్యలు జరగకుండా చూడాలన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వం చేపట్టిన ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం నుండి దత్తత అనేది ఎలా తీసుకోవాలనే విషయమై టీచర్లకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.పద్మ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ వి.రమణి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిసెక్టార్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

*రామన్నపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, ఎస్సై డి. నాగరాజు 2కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర సమరయోధులు, వారు చేసిన సేవలు, త్యాగాల గురించి వివరించారు. ప్రజలకు పోలీసులకు నడుమ ఉండాల్సిన సత్సంబంధాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కె .రాంబాబు, సి.హెచ్ సత్యనారాయణ, డి స్వామి, డి ప్రవీణ్ కుమార్, సైదులు, కృష్ణమూర్తి, రవి, స్థానిక నాయకులు జెల్లెల పెంటయ్య, సాల్వేరు అశోక్, వెంకటేష్, బల్గూరి అంజయ్య, సోమయ్య ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వ వెంటనే నష్ట పరిహారం అందించాలి

*హుజూర్ నగర్ రూరల్ ,అక్టోబర్ 31 ,ప్రభాత వా*



మొంథా తుఫాన్ వలన హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలనిమాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరం, శ్రీనివాసపురం గ్రామాల్లో మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, స్థానిక రైతులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల వలన పంటలు నీటిలో మునిగి అన్నదాతలకు తీవ్రంగా నష్టం వాటిలిందన్నారు. వేల ఎకరాలలో కోత దశలో ఉన్న వరి పొలాలు నేలకొరిగి పంట దిగుబడి తగ్గడంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపేలా ఉన్నాయన్నారు. పత్తి ఏరడానికి సిద్ధమైన తరుణంలోనే తుఫాన్ రావడంతో రైతులకు కోలుకోలేని విధంగా నష్టం వాటిలిందన్నారు. రైతంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరి వలన నిన్న మొన్నటి వరకు యూరియా బస్తాల కోసం రాత్రి ,పగలు తేడా లేకుండా రోజులు తరబడి క్యూ లైన్ లో నిలబడి పంటలు బతికించుకుంటే ..నేడు బారీ వర్షాలు కురిసి రైతు నడ్డి విరిచాయన్నారు .నష్టపోయిన రైతన్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలు చేస్తున్నట్లా ..లేనట్లా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేలు నష్టపరిహార సహాయం అందించి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, సామల మట్టా రెడ్డి, వుస్తెల లింగారెడ్డి ,ఉస్తేల గురువారెడ్డి ,కట్ట సతీష్, ఉస్తేల సీతారాంరెడ్డి ,మిర్యాల శ్రీనివాస్ ,కొప్పుల శ్రీనివాస్ రెడ్డి ,సింగతల సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి , చిన్న రాంరెడ్డి , సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ.

*.హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం స్వామివారికి కుంకుమ పూజ కార్యక్రమం,అనంతరం దేవాలయంలో గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ గోపూజ కార్యక్రమానికి సహకరించిన ములుగు భాస్కర్ వీణ ,జూలకంటి ఉపేందర్ మమతా ,వేదుల రమేష్ సరస్వతి , దుల్లూరు భాస్కరరావు అరుణ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాస చార్యులు, యరగాని గురవయ్య,వెంకట్ రెడ్డి, సత్య నారాయణ, పెండ్యాల వీరేందర్,వీరస్వామి, ప్రదీప్ కుమార్, ముదుంబై లక్ష్మి,అనసూర్యమ్మ, పుష్ప,అరుణమ్మ, నాగమణి, కన్నమ్మ, ఆలయ సిబ్బంది, యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ భక్తులు పాల్గొన్నారు.

## కమ్యూనిజం తోనే సమ సమాజ స్థాపన



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

భారతదేశంలో పాటు ప్రపంచంలో సమసమాజ స్థాపనకు కమ్యూనిజమే మార్గదర్శకమని మాజీ ఎమ్మెల్యే,, సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ(ఎం ) పట్టణ కమిటీ సమావేశం లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా పాలన ఉన్న రాజ్యాలలో ఎటువంటి అసమానతలు ఉండవని, అందరికీ విద్య,వైద్యం, ఉపాధి, సమానత్వం లభిస్తుందన్నారు దేశంలో మతతత్వం రాజ్యమేలు తుందని, మన దేశంపై అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించలేని పరిస్థితుల్లో కేంద్ర పాలకులు ఉన్నారని అద్దేవా చేశారు తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య సఖ్యత లేక ఎవరి పెత్తనం కోసం వారు పంచాయతీలు పెట్టుకుంటూ పాలన వదిలేశార న్నారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాగారపు పాం డు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, రేపాకల మురళి తురక వీరయ్య చిన్నం వీరమల్లు పాశం వెంకట నారాయణ,రేపాకుల వీర స్వామి శీలం వెంకన్న గణపవరం శీను పంగ వెంకటి ముసిని శంభయ్య పాశం వీరబాబు చింత కాయల పర్వతాలు దుగ్గి వేణు మీసాల వీరబాబు శీలం సావిత్రి, కిషోర్ తదిత రులున్నారు.

## పాలకీడులో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

*నేరేడుచర్ల (పాలకీడు) అక్టోబర్ 31 ప్రభాతవార్త*



భారత దేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 41వ వర్ధంతిని పాలకీడులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావులు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూమహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ. అనిపేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిందనిఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా నేడు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నామని ఆన్నారు చరిత్రలో ఇందిరాగాంధీ వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని అన్నారు , ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు

## 7 నుండి ప్రారంభమయ్యే చెకుముకి సైన్సు పోటీలను జయప్రదం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*



నవంబర్ 7 న పాఠశాల స్థాయి, 21 న హుజూర్ నగర్ మండల స్థాయి అనంతరం జరిగే జిల్లా రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆర్డిఓ వీ శ్రీనివాసులు మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ లు అన్నారు. చెకు ముకి సైన్స్ పోటీల గోడ పత్రికను శుక్ర వారం వారు ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచి అవగా హన కల్పించే విధంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. మండల సాయి పోటీ ల నిర్వహణ అనంతరం 28 న జిల్లా స్థాయి పోటీలు, డిసెంబర్ 12 నుం చి 14 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీవో లావణ్య, పలు పాఠశాల ల హెచ్ ఎంలు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, సభ్యులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయం పటేల్ జీవితం : అదనపు ఎస్పీ




*హుజూర్ నగర్ క్రైమ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేయడంలో కీలకపాత్ర వహించిన సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ఆదర్శ ప్రాయమని సూర్యాపేట జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పోలీసుశాఖ ఆద్వర్యంలో శుక్రవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఇందిరా సెంటర్ వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ని నిర్వహించారు. అనంతరం సి ఐ చరమందరాజు అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటమే ఊపిరి గా ఆయన జీవిత ప్రస్థానం కోనసాగిందని. భారతదేశ ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కలిగి ఉండటానికి సమగ్రత కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన అన్నారు. దేశ సమగ్రత, భద్రత, ఐక్యత కోసం పటేల్ చేసిన కృషిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో శ్రీనివాసులు , మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి ,ఇంచార్జి ఎంపీడీవో లావణ్య ,ఎస్ ఐ మోహన్ బాబు , రెవిన్యూ ,పోలీస్ ,మున్సిపల్ ,పంచాయితీ రాజ్ సిబ్బంది, ప్రభుత్వ ,ప్రయివేటు పాటశాల ల విద్యార్దులు , ఆటో డ్రైవర్లు , పట్టణ యువత , తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం

*.నేరేడుచర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త*




ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నేరడుచర్లలో ఘనంగా నిర్వహించారు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం మొదలుకొని నేటి వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాలు సాధించుకుంటే వాటిని నాలుగు కోడ్ లుగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని తక్షణమే పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను తక్షణమే పర్మినెంట్ చేసి అందరికీ కనీస వేతనం కింద నేలకు 26 వేల రూపాయల జీతాన్ని చెల్లించాలని, స్కీం వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను లారీ అసోసియేషన్ అధ్యక్షుడు అకేష్ ప్రధాన కార్యదర్శి ఎస్కె రఫీ ఉపాధ్యక్షుడు బి కనకయ్య సహాయ కార్యదర్శి శంకర్ కోశాధికారి భూదేశ్వరరావు బీసీ హక్కుల సాధనష సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎం వెంకన్న షేక్ జానీ షేక్ నాగుల్ రోషన్ అల్తాఫ్ పాల్గొన్నారు

## దేశ సమగ్రత ,భద్రత, ఐక్యతకు కృషి చేయాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త*

దేశ సమగ్రత, భద్రత, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట ఏఆర్ డిఎస్ పి నరసింహ చారి అన్నారు, ఆయన శుక్రవారం మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి రాష్ట్రీయ





ఏక్తా దివస్ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు నుండి ప్రధాన కూడలి వద్దకు రన్ ఫర్ యూనిటీ చేపట్టిన కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో 565 కు పైగా చిన్నచిన్న సంస్థానాలను విలీన చేసిన ఘనత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు, దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, తాళ్ల సురేష్ రెడ్డి, నాగండ్ల శ్రీధర్, సరికొప్పుల నాగేశ్వరరావు, రాపోలు నవీన్ కుమార్, ధూళిపాల ధనుంజయ నాయుడు, కే సూరిబాబు, షేక్ బాషా,కొణతం నాగిరెడ్డి, కొత్త లక్ష్మణ్, పోలిశెట్టి శ్రీధర్, గంట సైదులు, వాళ్ల నరేందర్ రెడ్డి, రాజేష్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కందిబండ రవి, పోలీస్ సిబ్బంది వివిధ పాఠశాలల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నాగన్న గౌడ్ కు పరామర్శ

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

ఇటీవల హైదరాబాదు లోని నాగోల్ లోప్రమాదవశాత్తు గా య పడి వైద్య చికిత్స పొందిన ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎరగాని నాగన్న గౌడ్ ను హుజూర్ నగర్ లోని ఆయన నివాస గృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కు న్నారు త్వరగా కోలుకొని క్రి యాశీలక రాజకీయాల్లో చురుగ్గా తిరిగి పాల్గొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో ఎండి అజీజ్ పాషా, సమ్మెట సుబ్బ రాజు జక్కుల మల్లయ్య, నర్సింగ్ వెంక టేశ్వర్లు ఎంఏ అబ్దుల్ మజీద్, ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిం ద రావు, పి రామ్మూ ర్తి, బెల్లంకొం డ వెంకట్ నారాయణ పోతుల జ్ఞానయ్య మేళ్లచెరువు ముక్కం టి,గంజి శివ, లచ్చిమల్ల నాగేశ్వ రరావు, సుదర్శన్ బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, ఐల వెంకన్న, సప్పిడి సావిత్రి, పాశం కోటమ్మ, జహీరా బేగం, హనీఫ్ జక్కుల సుజాత, భార్గవ్, తదిత రులు ఉన్నారు

# ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం

**ఒకే చోట ఏళ్ల తరబడి ఉద్యోగం చేయడం. లంచాలు, అక్రమాలకు అడ్డాగా యాదగిరిగుట్ట దేవస్థానం. అప్రతిష్ట పాలవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం**

యాదాద్రి అక్టోబర్ 31, ప్రభాత వార్త : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం జరుగుతున్న అక్రమాలకు నియంత్రణ లేకుండా పోవడంతో అ ప్రతిష్టపాలు అవుతోంది. ప్రభుత్వం పగడ్బందీ నిర్ణయాలు తీసుకోకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, యాదగిరిగుట్ట దేవస్థానాలు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఇష్ట వేసుకోవడం, పారదర్శకంగా పనులు నిర్వహించకుండా పైరవీలు ఎక్కువగా జరగడం లాంటి అనేక కారణాలతో భక్తులకు అన్యాయం జరగడం, దేవస్థాన ఆదాయం భారీగా గండిపడడం, నిజాయితీ ఉద్యోగుల కంటే లంచగొండుల రాజ్యమేలుతుంది. కనీసం దేవుడనే భయము కూడా లేకుండా ఉద్యోగులు అన్యాయం చేస్తుండడంతో అతి పురాతన మహిమాన్విత తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద దేవస్థానం యాదగిరిగుట్ట రోజురోజుకు చర్చనీయంగా మారుతుంది. గతంలో చింతపండు దొంగతనం, గడ్డి కుంభకోణం, బదిలీల విషయంలో నియమాలు పాటించకపోవడం, ఈఓ స్థాయి అధికారి స్థిరంగా ఉండకపోవడం వల్ల టెండర్లు కూడా ఇష్టం వచ్చినట్లుగా కొనసాగుతున్నాయి. యాదగిరి కొండపైన ఇష్టరాజ్యం కొనసాగుతుంది. యాదగిరిగుట్ట దేవస్థానం విమర్శకు గురికాడంలో మొదటి వ్యక్తి ఊడెపు వెంకట రామారావు. 1997లో విద్యుత్ శాఖలో ఏఈ గా విధుల్లోకి ఉడపు వెంకట రామారావు చేరారు. తన తండ్రి మోహన్ రావు యాదగిరిగుట్ట దేవస్థానంలో సూపరిండెంట్గా విధులు నిర్వహిస్తూ మృతి చెందగా ఊడెపు రామారావుకు కారుణ్య నియమాల ప్రకారం విద్యుత్ శాఖలో ఉద్యోగంలో చేరారు. అప్పటినుండి సుమారు 27 సంవత్సరాల నుండి యాదగిరిగుట్ట దేవస్థానంలోనే రామారావు విధులు నిర్వహిస్తూ ప్రమోషన్లు పొందారు. ఇటీవల సురక్ష సిబ్బంది వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించాలని ఆరోపణతో సస్పెండ్ అయిన రామారావు 9 నెలల తర్వాత ఏప్రిల్ మాసంలో



తిరిగి విధుల్లో చేరారు. పైరవీలకు మారుపేరుగా పిలవబడుతున్న రామారావు దేవాదాయశాఖ ఇన్చార్జి ఎస్. ఈ గా బాధ్యతలు కూడా స్వీకరించారు. ఎస్ ఈ హోదాలో బుధవారం యాదగిరిగుట్ట కు వచ్చిన ఊడెపు రామారావు అదే రోజు రాత్రి కాంట్రాక్టర్ దగ్గర రూ. 1.9 లక్షలు లంచం పుచ్చుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు. యాదగిరిగుట్ట దేవస్థానం చరిత్రలో లంచం తీసుకొని దొరికిపోవడం ఇదే మొదటిసారి. మరెందరో ఉద్యోగులు యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉన్నారని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. దేవస్థానానికి ఆదాయం గండి కొడుతూ భక్తులకు నెత్తిలో శఠగోపం పెడుతున్న ఉద్యోగులపై కొరడా ఝులిపించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రక్షాళన దిశగా అడుగులు వేసి ఆలయ గౌరవాన్ని కాపాడాలని భక్తుల కానుకలను రక్షి ంచాలని కోరుతున్నారు.




## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త : రాజాపేట గ్రామం లో పూస నర్సింగరావు..ఇటీవల మృతి చెందగా గురువారం రాత్రి కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (170వ ) 5000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ



కార్యక్రమం లో గాండ్ల నర్సింగరావు, చెలమపల్లి లక్ష్మన్, కయితి బాల్ రెడ్డి, మేకల రమేష్, బురుగు శేఖర్,సాధనబోయిన శంకర్, పంది రాజు, కోయ మధు,మెండు భగవాన్, రాగీర్ బాలయ్య, దప్పు రాజు, దప్పు ముని, కుటుంబ సభ్యులు ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

రాజాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త : పటేల్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం భారతదేశ ఐక్యతకు ప్రతీక, ఉక్కుమనిషి సర్దార్



వల్లభాయ్ పటేల్ 150వ, జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏకతా దివస్ లో భాగంగా రాజాపేట లో గురుకుల విద్యార్థులు, యువకులు, పోలీసు బృందం తో జరిగిన 2కే రన్ ఫర్ యూనిటీ లో పాల్గొని ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడారు. దేశ ఐక్యతకు బలమైన పునాది వేసిన మహానాయకుడు సర్దార్ పటేల్ జీవితమని ప్రతి ఒక్కరికీ ప్రేరణ అన్నారు. ఆయన దూరదృష్టి, ధైర్యం, దేశభక్తి ఈ తరం వారు నేర్చుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు . ఐక్యతలోనే శక్తి, పటేల్ ఆత్మస్ఫూర్తి మనలో ఎప్పటికీ నిండుగా ఉండాలని ఎస్సై ఆశాభావం వ్యక్తం చేశారు.

# అదృష్టం తో అప్పుల చెల్లింపు.

**లక్కీడ్రా పద్ధతిలో ప్లాట్ యజమాని వినూత్న ప్రయత్నం**

ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త, అప్పుల భారంతో అలమటిస్తున్న ఓ ప్లాట్ యజమాని తన ఆస్తి అమ్మకాన్ని లక్కీ డ్రా రూపంలో మార్చి కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నాడు. ఆలేరు మున్సిపాలిటీ ఆరోవార్డు, బహదూర్ పేట పరిధిలో ఉన్న 270 గజాల ప్లాట్ యజమాని, రియల్ ఎస్టేట్ రంగంలో నష్టపోయి, ఇప్పుడు అప్పులు చెల్లించలేని స్థితికి చేరుకున్నాడు. సాధారణంగా ప్లాట్ అమ్మకానికి ప్రయత్నించినా కొనుగోలుదారులు లేకపోవడంతో, కొత్త ఆలోచనతో ముందుకు వచ్చాడు. ప్లాట్ విలువను విభజించి, 999 / రూపాయల చొప్పున 1500 లక్కీ కూపన్లు, మొదటి 270 గజాలు ప్లాట్, రెండవ బహుమతి 2.5 గ్రాం బంగారం, మూడవ బహుమతి10 తులాల వెండి విడుదల చేసి, వాటి ద్వారా డ్రా నిర్వహించి ఆ ప్లాట్ను అదృష్టవంతుడికి అందజేయాలని నిర్ణయించాడు.ఈ విధానం ద్వారా తన అప్పులు తీర్చుకోవడంతోపాటు, ఇతరులకు కూడా తక్కువ మొత్తంలో పెద్ద ఆస్తి పొందే అవకాశం




కల్పిస్తున్నాడు.స్థానికులు చెబుతూ....ఇది ఓ సరికొత్త ప్రయత్నం. న్యాయబద్ధతతో, పారదర్శకతతో డ్రా నిర్వహిస్తే అందరికీ లాభమే అని అభిప్రాయపడుతున్నారు.ఏదేమైనా, అప్పుల భారం నుంచి బయటపడటానికి అదృష్టాన్ని ఆశ్రయించిన ఈ ప్రయత్నం ప్రస్తుతం ఆలేరు పట్టణంలో చర్చనీయాంశమైంది.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

తుర్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఉన్న సంస్థానాలన్నిటిని ఆయన రాజకీయ చాతుర్యంతో దేశంలో కలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా ,సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య ,పెండెం నరసింహులు, గోనె కృష్ణ, రాజు, కందుకూరి వేణు, దొంకెన ప్రభాకర్ ,మాదోత్తు సురేష్ నాయక్ ,మోహన్ నాయక్, కానుగంటి భాను పాల్గొన్నారు

## జాతీయ సమైక్యతా స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్



మోటకొండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: జాతీయ సమైక్యతా స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని యాదగిరిగుట్ట సిఐ శంకర్ గౌడ్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవర ణలో నిర్వహించారు. ఈ సందర్భం గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రప టానికి సి ఐ శంకర్ గౌడ్ పోలీస్ సిబ్బంది పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరిచే సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఎం ఇ ఒ రఘురాం రెడ్డి విద్యార్థులకు జాతీయ సమైక్యత దినోత్సవం గురించి వివరించారు. కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ మల్లేశం ,పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

...ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవా



ఆలేరు పట్టణం లో ఎంఎల్ఎస్ పాయింట్లో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. చెక్క వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో హమాలి సంఘం కార్మికులు కరుటూరి శ్రీనివాస్, వగ్గు వెంకటేష్, దడిగ చంద్రయ్య, కుండే వెంకటేష్, బర్మా ఉప్పలయ్య, గజరాజ సంపత్, ఎగిడి కుమార్, బంద్రు సంపత్, కొక్కలకొండ యాకూబ్, గణం వెంకటేష్, పల్లె వెంకటయ్య, నంద శ్రీశైలం, దడిగే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవా



మందనపల్లి గ్రామంలోని ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందిని ప్రశ్నిస్తూ, ఇప్పటివరకు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చిందో, వచ్చిన ధాన్యంలో తేమ శాతం ఎంత ఉందో, ఎన్ని కుప్పలు ఉన్నాయో, కొనుగోలు ఎంతవరకు పూర్తయిందో వివరాలు తెలుసుకున్నారు.అలాగే టాబ్ ఎంట్రీలు సమయానికి పూర్తవుతున్నాయా, రైతులకు ధాన్యం అమ్మిన మొత్తానికి డబ్బులు ఖాతాల్లో జమ అయ్యాయా అని విచారించారు. దీనిపై అధికారులు ఇప్పటివరకు సుమారు 50 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వి. ఆంజనేయులు,ఆర్ ఐ భద్రయ్య, జి పి ఓ యాదయ్య, ఎఫ్ పి ఓ చైర్మన్ వస్పరి స్వామి, రైతులు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి :

రాజాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త: మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ ఆశయ సాధన గరీబీ హఠావో కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని



రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ కోరారు. శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీర్ల లవన్, పొట్టబత్తిని వెంకటేశం, ఆడెపు గణేష్, పిండి కూర మహేష్, నాగపురి నాగరాజు, సగ్గు లక్ష్మణ్ ఉన్నారు.

## రాజపేటలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

రాజపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జరిగాయి. చిత్రపటానికి పూల మాలలు వేశారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరిం



చుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్, యాదయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నమిల రమేష్, యువకులు నాయకులు పాల్గొన్నారు

## రైతాంగాన్ని ఆదుకొని నష్టపరిహారాన్ని అందించాలి

తుంగతుర్తి . అక్టోబర్ 31. ప్రభాతవార్త



కాలం కష్టం చేసి తీరా చేతికందే సమయంలో అకాల వర్షాలతో పంట మొత్తం నీటి లో మునగడం వలన రైతులు తీవ్రమైన నిరాశతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నష్టపోయిన పంటను పరిశీలించి మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నెల రోజుల నుండి వరి పంటను కోసుకొని ఐకెపి సెంటర్లో ఆరబోసిన ధాన్యం తడిసి మొలకెత్తి న దుస్థితి ఏర్పడిందనీ అన్నారు.కొనుగోలు కేంద్రాలను ఏర్పర్చిన కాంటాలు వేయకపోవడంతో పంట మొత్తం నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తేమతో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు .కోతకు వచ్చిన వరిపంట వర్షాల వలన మొత్తం పంటకిందపడి నీళ్లలో మునిగిపోవడం చేత పంట అపారమైన నష్టం జరిగిందని అధికారులు సర్వే చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల రూపాయలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు ఐకెపి సెంటర్లు తగిన వసతులు లేకపోవడం ఆరబెట్టే అంత స్థలం లేకపోవడం పంట ఇంకా మొలకొచ్చే పరిస్థితులు ఉన్నందున వెంటనే ఐకెపి సెంటర్లో ఉన్న ధాన్యాన్ని కాంటాలు పెట్టి త్వరగా మిల్లులకు పంపాలని అన్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు పల్లా సుదర్శన్ ,శాఖ కార్యదర్శి పాల బిందెల జానయ్య ,బాలయ్య ,బత్తుల వెంకటయ్య ,లింగయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి. అక్టోబర్31. ప్రభాతవార్త



సంక్షేమం దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగుతుందని,రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బిల్వ సాయి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు వెంటవెంటనే చేరవేయాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకెపి కేంద్రాల్లో దాన్యం విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న ఏ గ్రేడ్ కు రూ.2389, బి గ్రేడ్ కు2369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ.500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దాయానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ సగ్గం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పశుల అశోక్ యాదవ్, భాష బోయిన వెంకన్న, మూరగుండ్ల ముత్తయ్య, చంటి వెంకన్న,రచ్చ నవీన్, ఐకెపి నిర్వాహకుడు సన్నాయిల శశిధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం

తుంగతుర్తి . అక్టోబర్ 28. ప్రభాతవార్త



ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హమాలి యూనియన్ మండల అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, లేబర్ చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తూ కార్మికుల హక్కులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని, 60 సంవత్సరాల వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కోట రామస్వామి, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యానికై రన్ ఫర్ యూనిటీ జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బంద్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ ,ఎస్పీ నరసింహ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత మరియు దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం లో ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ నర్సింహా మాట్లాడుతూపోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, తహసిల్దార్ కృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్సై జానయ్య, పట్టణ ఎస్సై లు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ, ఆర్ఎస్ఐ లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ సీతారామ్ రావు

తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం లోని రాజన్న కొక్య నాయక్ తండా మరియు తొండ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ సీతారామ్ రావు డిర్ డి వో, డి సీ ఎస్ వో తో కలిసి వర్షం వలన తడిసిన ధాన్యము రాశుల ను పరిశీలించి నారు, తడిసిన ధాన్యము మరియు తేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కాంటాలు వేసి మిల్లు శ్రీ సాయిరాం రైస్ మిల్లు సూర్యాపేట కు పంపవలసినదిగా ఆదేశించారు వీరి వెంట పీడీ అప్పారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహనబాబు, పంచాయతీ అధికారి యాదగిరి తహసీల్దార్ హరిప్రసాద్ ఏవో నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ లాజర్ సీసీ నాగయ్య జీపీవో మధుసూదన్, నాగలక్ష్మి ్మ డీటీ లు రాజశేఖర్, శ్రీధర్ రెడ్డి లతో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.

తిరుమలగిరి అక్టోబర్ 31 ప్రభాతవాస్తర్ధాం

ˉ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో తిరుమలగిరి తెలంగాణ చౌరస్తా నుండి పాత గ్రామం వరకు 500 మందితో భారీగా ర్యాలీ నిర్వహించారు యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం లో పెద్ద ఎత్తున యువత మరియు విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా మాట్లాడుతూపోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో 500 మంది పౌరులతో తెలంగాణ చౌరస్తా నుండి పాత గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఇంత పెద్ద ఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. స్వాతంత్రం అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ హరిప్రసాద్ నాగారం సిఐ నాగేశ్వరరావు తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు సుంకరి జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య చేను శ్రీనివాసులు ఆర్ ఐ సుజిత్ రెడ్డి ఇంటలిజెంట్ కానిస్టేబుల్ సుధాకర్ పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవలమ్మ నాగారంలో చిరుత సంచారం

*చౌటుప్పల్ అక్టోబర్ 31 ప్రభాత వార్త.*

మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో చిరుతపులిసంచరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఊరికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో యువకులకు చిరుత కనిపించిందని సమాచారం గ్రామంలో దావహణంలా గ్రామము లో వ్యాపించడం తో ప్రజలు ఉలిక్కిపడ్డారు. విషయం తెలుసుకున్న అటవీ, పోలీసు సిబ్బంది డి. నాగారం, పీపుల్ పహాడ్ గ్రామాలకు చేరుకొని, చిరుత సంచరించిన ప్రదేశాలను పరిశీలిస్తున్నారు. గ్రామస్తు తెలిపిన వివరాలు ప్రకారం చిరుత కాదు హైనా అనే జంతువుగా ప్రాథమిక నిర్ధారణకు అటవీశాఖ అధికారులు



వచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఎం ఏ మోహ్రాజ్, బీట్ ఆఫీసర్ సిహెచ్ రవి తదితరులున్నారు.




## ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాత వార్త.*

106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, చౌటుప్పల్ పట్టణంలో ఈఎస్ఐ ఆస్పత్రి స్థాయిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సిపిఐ మున్సిపల్ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, రెహమాన్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరు రాములు, కొక్కు సైదులు, బోదుల యాదయ్య ఈశ్వర్, ఎర్ర యాదయ్య, రొడ్డి నరసింహ, మంకులు, బద్రి యాదయ్య, కొండే స్వామి, రాచకొండ రాములు, స్వామి, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు



*మోతె అక్టోబర్ 31 ప్రభాత వార్త.*

.పంటలు దెబ్బతిన్న, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వెళ్తూ శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో తుఫాన్ కు దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా ,మండల నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షం కారణంగా చేతికి వచ్చిన పంట రైతుకు అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను అంచనా వేసి పరిహారం అందించాలన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఐకెపి కేంద్రాల ప్రారంభించి 20 రోజులు అయినప్పటికీ నేటికీ ఎక్కడ ధాన్యం కొనుగోలు చేసిన దాఖలు లేవని తెలిపారు . రైతులకు ఎకర నికి రూ.10 వేలు నష్ట పరిహారం ప్రకటించడం సరికాదని , నష్టపరిహారం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు మండల నాయకులు రాష్ట్ర అధ్యక్షుడి కి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, నూనె సులోచన, సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య,కలగాని నారాయణ, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్గడ్డికొప్పుల వీరారెడ్డి , దామిడి గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాత వార్త.*

ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు పేర్కొన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో కత్తుల జైపాల్,శిక్షణ కేంద్ర నిర్వాహకురాలు బోడ శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుక

*చౌటుప్పల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ 41వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్ గార్లు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గరీబ్ హటావో నినాదం తో హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు కల్పించి భూములు ఇచ్చి పేదరిక నిర్మూలన కోసం కృషి చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఇందిరమ్మ దని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొనీ అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మునిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురవి నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కాంటాలు చేయాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్తటీవల*

కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన వరి ధాన్యం రాశులు పూర్తిగా తడిసిపోయాయని, తడిసిన ధాన్యమును 20 శాతం తేమ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఉన్నత అధికారులను కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా సివిల్ సప్లై మేనేజర్ దాచేపల్లి హరికృష్ణ, చౌటుప్పల్ ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డిలు సందర్శించి తడిసిన ధాన్యమును పరిశీలించారు. రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గడిచిన ధాన్యమును ఆరబెట్టి తాము సూచించిన రైస్ మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు అధికారులు సూచించారు. తాము పండించిన వరి ధాన్యం పూర్తిగా మార్కెట్లో కుప్పలు గా పోయడం వల్ల కొనుగోలు జరగకపోవడంతో తుఫాన్ వల్ల పూర్తిగా తడిసిపోయాయని, తడిసిన ధాన్యము కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని అధికారులను రైతులు వేడుకున్నారు. రైతులకు నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. ధాన్యం కుప్పలపై తడవకుండా కవర్లు కప్పుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ ఐ కె సుధాకర్ రావు, ఏఈఓ ఉమామహేశ్వరి, సంఘం కార్యదర్శి వై రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలిఅదనపు కలెక్టర్ వీరరెడ్డి



*బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

:రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి కొనుగోలు కేంద్రాల ఇం చార్జీలకు సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టుకొని శుద్ధి చేసుకోవాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటావేసి లారీ లోడింగ్ చేసి మిల్లులకు పంపాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కేంద్రం ఇన్చార్జిలకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, పుస్తకాల నిర్వహణ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ ప్రియాంక, ఎపీయం మీనా, సీసీ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, ఏ ఈ ఓ సునీత, కేంద్రం ఇన్చార్జులు, రైతులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

*బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ, తెలంగాణ ప్రాంతాన్ని రజాకారుల నుండి విముక్తి చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న నిర్ణయంతో ఐదు రోజుల్లో నిజాం సర్కార్ని ఓడించి భారత్ యూనియన్ లో కలిపి స్వాతంత్రాన్ని ఇచ్చారని అన్నారు. ఆరోజుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణ స్వాతంత్రం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కో కన్వీనర్ కడెం పాండురంగం,ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి పసులాది రామచందర్, మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బానోతు బాల్య నాయక్, మండల కార్యదర్శిలు రాంపల్లి రేణుక,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, మండల యువమోర్చా అధ్యక్షులు కసాగోని వంశీ గౌడ్, మండల యువమోర్చా ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్ గౌడ్, బానోతు బుచ్చా నాయక్, పసులాది శ్రీకాంత్ ముదిరాజ్, గూడూరు బాల్ రెడ్డి, బానోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

*మద్దిరాల అక్టోబర్ 31 ప్రభాత వార్త:*




జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్ ఐ వీరన్న అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ తాసిల్దార్ ఆహేశ పర్విన్ ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ,ప్రారంభించరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. కాగా యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో మద్దిరాల చౌరస్తా మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాస చారి, సాలయ్యా, ప్రజలు, యువకులు శ్యాంరెడ్డి, సాగర్, మైపాల్ రెడ్డి శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మేంధా తుఫాన్ బాధిత రైతులను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, (ప్రభాత వార్త) : మెంధా తుఫాన్ తో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్ట పోయిన రైతులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో తుఫాన్ ధాటికి నేలకొరిగిన వరి పంటలను సిపి పార్టీ అనుబంధ సంఘాల నాయ కులతో కలిసి శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ నష్టపో యిన రైతాంగానికి ఎకరాకు రూ 10వేలు ఇస్తామన్నారు కానీ పెట్టుబడులు పెరగడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ 20



వేల చెప్పున మొత్తంగా 40 వేలు ఇవ్వాలని కోరారు. తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్టపరి హారాన్ని అంచనా వేసి ఆర్థిక సాయం త్వరగా అందించాల న్నారు. స్థానిక వ్యవసాయ అధి కారులు. ఈ ప్రాంతంలో కేవలం రెండు శాతమే నష్టం వాటిలింద ని ఆర్థిక సహాయం రాదని రైతు లతో పేర్కొనడం సరైంది కాద న్నారు అనంతరం ఆర్డిఓ వి శ్రీని వాసులకు డిమాండ్లతో కూడి న మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్ర మం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి, దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వ ర్లు గుండు వెంకటేశ్వ ర్లు, నాయకులు జక్కుల రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ, చన్నగాని సైదు లు దేవరం శ్రీనివాస్ రెడ్డి గోసుల శ్రీనివాస్, కటారి వెంకన్న, కాకి అమృతా రెడ్డి, లింగరాజు జం గాల సైదులు, బొంబోతు సైదు లు, తెల్లబోయిన సింహాద్రి, వెంక న్న, మైకు శీను తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి టీచర్లు భ్రూణ హత్యలు, శిశు విక్రయాలపై అవగాహన కల్పించాలి



హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 31: గ్రామాల్లో శిశు విక్రయాలు, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలపై అంగన్వాడీ టీచర్లు అవగాహనలు కల్పించాలని సిడిపిఓ శాంతి సూచించారు. శుక్రవారం అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భ్రూణ హత్యలు, శిశు విక్రయాలు, బాల్యవివాహాలు, స్కూల్ డ్రాప్ అవుట్ పై మాట్లాడుతూ ప్రతి విలేజ్ లెవెల్లో బాల్య వివాహాలు, శిశువిక్రయాలు, భ్రూణ హత్యలను జరగకుండా చూసుకోవాలని, అలా ఎవరైనా పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. వారి పేర్లు కూడా గోప్యంగా ఉంచుతామనీ ముందుకాన్పులో ఇద్దరమ్మాయిలు ఉండి మూడు కాన్పుకు అమ్మాయి పుడితే తల్లిదండ్రులు వారిని వేరొకరికి విక్రయించకుండా అంగన్వాడీ టీచర్ అవగాహన కల్పించి శిశుగృహాలో జాయిన్ చేయించాలి, స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని వారిని తిరిగి స్కూల్లో జాయిన్ చేయించాలని తల్లులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, డీ సి పి యూ అధికారి మహేష్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పోరాట సాధన ఏఐటీయూసీ లక్ష్యం



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త : కార్మికుల హక్కుల సంక్షేమమే ఏఐటియుసి యూనియన్ ప్రధాన లక్ష్యమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఏఐటీయూసీ, 106 వ ఆవిర్భావ దినోత్స వం సందర్భం గా హుజూర్ నగర్ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట జెండాను నాయకులతో కలిసి ఆవిష్కరిం చిన అనంతరం ఆయన మాట్లా డుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన, బొంబాయి నగరంలో ఏర్పడిన ఏఐటీయూసీ నాటి నుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కోసమే పోరాడుతుంద న్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మికుల వ్యతిరేక, విధానాలపై రాజులేని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుం డు వెంకటేశ్వర్లు, ఇందిరాల వెంక టేశ్వర్లు, మామిడి వెంకయ్య జెట్టి ప్రసాద్, ముదుసు పాపారావు, దగ్గుబాటి, సత్యానందం, బెల్లం కొండ రామ్మూర్తి పొనుగోతు గో పి, జక్కుల మల్లయ్య, పండగ వెంకన్న, పంకజ్, రమేష్, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి



మునగాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త :మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలు రైతులను ఆదుకోవాలని రైతు సమన్వయ సమితి కన్వీనర్ సుంకర అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణ గూడెం లో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొలాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి రైతులు తీర పంట చేతికొచ్చే సమయంలో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితిలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులను ఆదుకునే విధంగా పంట నష్టపరిహార సర్వేలు చేపట్టి పంటలు దెబ్బతిన్న రైతన్న ఆదుకోవాల్సి న అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు ఉడుం కృష్ణ , రామయ్య,వెంకన్న,వెంకట్‌రెడ్డి, ు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించకపోతే ఉద్యమం..

కోదాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త: తుఫాను ప్రభావంతో భారీగా కురిసిన వర్షంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంటకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల రూపాయల పెట్టుబడి పెట్టి



ఎరువులు చల్లి రక్షించుకున్న పంట నష్టపోతే జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కనీసం పరామర్శించే సమయం కూడా లేదని ఎద్దేవా చేశారు. ఇక్కడ రైతులు విలవిలలాడుతుంటే హైదరాబాదులో విలాసంగా గడుపుతున్నారని విమర్శించారు. ప్రజలకు అవసరం లేని సమయంలో హెలికాప్టర్ పై చక్కర్లు కొట్టే ఆయనకు అన్నదాతల బాధలు గుర్తుకు రాకపోవడం బాధా కరమన్నారు. వ్యవసాయ అధికారులు ఇప్పటికీ పంట నష్టాన్ని అంచనా వేయకపోవడం శోచనీయమన్నారు.. గత ఏడాది కూడా భారీ వర్షానికి నష్టపోయిన పంటకు నామమాత్రంగా పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించకపోతే రైతులతో కలిసి ఉద్యమం నిర్వహిస్తాని హెచ్చరించారు.

# రాజవరంలో శివకేశవుల ఆలయం లో మూల విరాట్ పై సూర్య కిరణాలు

హాలియా (తిరుమలగిరి సాగర్ )అక్టోబర్ 31. ప్రభాత వార్త :



మండల పరిధిలో ని రాజవరం గ్రామంలో కార్తీక మాస ఉత్స వాలల్లో భాగంగా పురాతన శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు వెంకటేష్ శర్మ ఘనంగా పూజ కార్య క్రమాళ్ళు నిర్వహించారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి శివ కేశవులు కలిసి ఉన్నటువంటి రాజవరం గ్రామం లోని ఆలయం లో శుక్రవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో మూల విరాట్ మీద సూర్యకిరణాలు పడడం చాలా విశేషం అన్నారు అర్చకులు. ఈ ఆలయం యొక్క ప్రాముఖ్యత మంత్ర శాసనంలో కూడా ఆలయం గురించి వివరణ ఉంది అన్నారు. భక్తుల చే అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులు సూర్య కిరణాలు పడటాన్ని గమనించి వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ యొక్క అద్భుత దృశ్యం చూసి భక్తులు పులకరించారు. అదేవిధంగా ఎంతో గొప్ప చరిత్ర కలిగినటువంటి శివాలయంలో ఇది కూడా ఒక శివాలయం అని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మునగాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త :రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సరిత పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలో ని ముకుందా పురం గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నన్సరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన రైతులు ఒక సంఘంగా ఏర్పడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రంను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో బి రాజు, ఏఈఓ మహిత, ఆర్ఐ. రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామేలు, ఒరుగంటి రవి, శ్రీపాల్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, మోహన్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు అజయ్ కుమార్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: కెనరా బ్యాంక్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కెనరా బ్యాంక్ మేనేజర్ చిన్న అన్నారు. ఈ సందర్భంగా 26 కోట్ల 78 లక్షల బిజినెస్ అయిందని 4 వేల 74 కోట్ల ప్రాఫిట్ వచ్చినందుకు మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్లో శుక్రవారం సిబ్బంది , ఖాతాదా రుల తో కలిసి కేక్ కట్ చేశారు. ఖాతాదారులు, రైతులకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా పంట రుణాలను అందిస్తుం దని వీటితోపాటు కమర్షి యల్ సేవలకు రుణ సౌకర్యం ఉంటుందని వాటిని వినియో గించుకోవాలని, ముఖ్యంగా చదువుకున్న యువత స్వయం ఉపాధి కోసం కెనరా బ్యాంక్ తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తుందన్నారు. ఉపయోగకరమైన ఎన్నో రకాల సేవలను అందిస్తోందని వ్యాపా రస్తులు ,రైతులు ఈ సేవలను తప్పకుండా ఉపయో గించు కోవాలన్నారు తమ బ్యాంకు ద్వారా వ్యవసాయం, ఉపాధి కల్పన, వ్యాపారం, ఇండ్లు, వాహ నాలు, డ్వాక్రా సంఘాలకు రుణాలు అందజేస్తున్నా మన్నారు ,ము ఖ్యంగా వ్యవసాయానికి తమ బ్యాంకు ద్వారా రుణాలను అందజేస్తున్నా మన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, , అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన వంటి వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళ న్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల వారికి మెరుగైన సేవలు అందించి, వారి సంక్షేమం కోసం నిరం తరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఖాతాదా రులు రైతులు తీసుకున్న రుణాల ను నిర్ణీత గడు వులో చెల్లిస్తే తిరిగి రుణాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమా వేశంలో సిబ్బంది మహేష్ కుమార్, నిరంజన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు పెద్దపీట

: అద్దమడుగు రాజేష్ పైలెట్

బొమ్మలరామారం అక్టోబర్ 31 ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తుందని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దం అడుగు రాజేష్ పైలెట్ అన్నారు. శుక్రవారం మండలంలోని పిల్లిగుండ్ల తండా. మర్యాల. చౌదర్పల్లి. జలాల్పూర్. రామలింగంపల్లి. బొమ్మలరామారం. హాజీపూర్. నాగినేనిపల్లి.మైలారం. పాడి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల పెద్దపీట వేస్తూ వారికి ప్రోత్సాహంగా ధాన్యం కొలుగోలు సెంటర్ ను వారి చేతుల మీదుగా కొనుగోలు చేయాలని ఉద్దేశంతో ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదేశానుసారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. రైతు దగ్గర పండించిన ప్రతి గింజ కొంటామని హామీ ఇచ్చారు . సన్న వోడ్లకు కూడా బోనస్ వెంటనే ఇస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్లకు హమాలీ కొరత లేకుండా చూస్తామని అన్నారు. ప్రతి సెంటర్లకు తాడిపత్రిలు గన్ని బ్యాగులు వేయింగ్ మిషన్లు సరిపడా



ఇచ్చామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్. దిరావత్ శీను నాయక్. కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధీరావత్ సునీత. పిఎసిఎస్ డైరెక్టర్లు మోకు మధుసూదన్ రెడ్డి. మర్రి ఆగం రెడ్డి. ఫకీర్ శ్రీకాంత్ రెడ్డి. ఏపీఎం చంచల యాదగిరి. ఏఈఓ. కావ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి జంగారెడ్డి. మన్యం నరేందర్ రెడ్డి. మోటె గట్టయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల ప్రవీణ్. దేవస్థాన కమిటీ చైర్మన్ వందుగ రాజు.రైతులు సహకార సంఘాల మహిళలు పాల్గొన్నారు...

## గ్రామాలలో పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :



నేటి నుండి మూడు రోజులపాటు అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు శుక్రవారం జారీ చేశారు.ప్రతిడివిజనల్ పంచాయతి అధికారులు,మండల పం చాయ తీఅధికారుల ు,కార ్యదర్శులు, మల్టి పర్పస్ కార్మికుల సహకారంతో పారిశుద్ధ్య పలు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ తయారీ చేసి నీరు నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రెయినేజీలను శుభ్రపరచడం, మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడం,ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం,తడి చెత్త పొడి చెత్తలను వేరు చేసి ట్రాక్టర్ల ద్వారా సేకరించి నిర్దేశిత ప్రదేశాల్లో డంప్ చేయడంతోపాటు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు.

## రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

రామన్నపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



వర్షం మూలంగా తడిసి రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతుల సమస్య పరిష్కరించాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రామన్నపేట వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం సిపిఎంరైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షం మూలంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన రాశులు వర్షానికి తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ,కొనుగోలు వేగవంతం కాకపోవడంతో రోజుల తరబడి రైతులు నిరీక్షి ంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రామన్నపేట మార్కెట్లో ధాన్యం రాశులు పోసి 20 రోజులు గడుస్తున్న కేవలం ఇప్పటికి రెండు లారీలు మాత్రమే పోయాయని, ఒక కాంట మాత్రమే తూకం వేస్తున్నారని అన్నారు. మండల వ్యవసాయ అధికారులు ధాన్యం పరిశీలన చేసి, మ్యాచర్ చూసి ఏ గ్రేడ్ కింద రాసిన జిల్లా అధికారులు వచ్చి వాటిని బి గ్రేడ్ కింద మార్చి రైతులను మోసగిస్తున్నారని, జిల్లా సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసగిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రకటనలో ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పి తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయమంటూ రైతులను బెదిరింపులకు గురి చేస్తుందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసి రైతులను కాపాడాలని ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు,అప్పం సురేందర్,నాగటి లక్ష్మణ్, మేడి ముకుందం,కూనూరు గణేష్, బూడిద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు

రామన్నపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం అధ్యాపకులతో కలిసి నిర్వహించారు. కళాశాలలోని జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ, సినీ నటుడు, సినీ నిర్మాత, మోటివేషన్ స్పీకర్ బెల్లి జనార్ధన్ ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి వ్యక్తి వెన్నెలా కరగి మరగాలని, అప్పుడే మన నిజ స్వరూపాన్ని నెయ్యిగా మార్చుకోవడంతో వారి వారి విలువ పెరుగుతుందని సూచించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడువేసనలకు, దూరంగా ఉండాలని ,అప్పుడే విద్యార్థులు ఉన్నతంగా మారుతానని వారు తెలిపారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మిరియాల హరిత తాడిశెట్టి శ్రీనివాసులు ఉపన్యాసాలు డాక్టర్ చిన్నబాబు డాక్టర్ తండు కృష్ణ కౌండిన డాక్టర్ నీలిమ డాక్టర్ సునీత డాక్టర్ రాజమోళి శీను అమర్ ఆంజనేయులు నరేష్ రాధిక రవి తదితరులు తోపాటు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## తిప్పర్తిలో ఘనంగా ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి వేడుకలు

అక్టోబర్ 31 ప్రభాతవార్త తిప్పర్తి

తిప్పర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని. పేద ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో. పల్లె ఎల్లయ్య. ఆదిమూలం ప్రశాంత్. గుండు శ్రీనివాస్. బద్దం సైదులు. జిల్లా మైనార్టీ నాయకులు మహ్మద్ బాబర్. వెంకన్న. పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

చిట్యాల రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రవణ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ తెలుసుకున్నారు. రుచితో పాటు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు చేతులు కడుగుకునే ప్రాంతంలో నీరు నిల్వ ఉండటం గమనించి వెంటనే రెండు గుంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓతో చరవాణిలో మాట్లాడి ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాన్యం నిలువలపై ఆరా తీసేందుకు రంగంలోకి దిగిన విజిలెన్స్ శాఖ

రోజుకో మలుపు తిరుగుతున్న దాన్యం గోల్ మాల్ వ్యవహారాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లా సివిల్ సప్లై శాఖ చరిత్రలో ఎప్పుడూ లేని స్థాయిలో వెలుగులోకి వస్తున్న దాన్యం మాయం కేసులు వ్యవస్థపరమైన అవినీతికి సజీవ ఉదాహరణగా మారాయి. విజిలెన్స్ విభాగం చేసిన ప్రాథమిక విచారణలు, డిస్ట్రిక్ట్ గోదాములు, మిల్లింగ్ సెంటర్లు, ,మార్కెటింగ్ యార్డుల్లోని ట్రాక్ షీట్లను పరిశీలించగా, అబ్బురపరిచే వివరాలు బయటపడ్డాయి. తవ్వినాకొద్ది అవకతవకలు వెలుగులోకి వస్తుండడంతో విజిలెన్స్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండ్లల లో పర్యటించి ప్రభాతవార్త వెలులోకి తెచ్చిన అక్రమాలపై శుక్రవారం కూపి లాగినట్లు తెలుస్తుంది..

**సాగు చేయకుండానే ధాన్యం పండినట్లు....**

గ్రామీణ స్థాయిలో పంట సాగు రికార్డులను పరిశీలిస్తే, పంట పండని భూములపై ధాన్యం పండినట్లు చూపించి రైతు పేర్లతో బోగస్ బిల్లులు సృష్టించారు.భూమి తడి చూడని రైతులకే కొనుగోలు స్లిప్పులు ఇచ్చి, మిల్లులకు వేల టన్నుల ధాన్యం చేరినట్లు రికార్డుల్లో నమోదైన సంఘటనలో విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసిన సంఘటన సైతం లేకపోలేదు.

**తూకం వేయకుండానే కొనుగోలు...**

కొనుగోలు కేంద్రాల్లో తూకం లేకుండానే, పేపర్‌పై మొత్తాలు వ్రాసి లావాదేవీలు ముగించిన ఘటనలు గుర్తించబడ్డాయి. ఇదిలా ఉంటే కొనుగోలు కేంద్రాలకు దాన్యం తేకపోయినా తెచ్చినట్లు, వాటిని తూకం వేసినట్లు ,సదరు ధాన్యం మిల్లులో దిగినట్లు ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో చోటు చేసుకున్న అక్రమాలు విజిలెన్స్ తనిఖీలు బట్టబయలు అయిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయంపై విజిలెన్స్ శాఖ కూపి లాగితే ఆసక్తికరమైన సంఘటనలు వెలుగులోకి రావడంతో అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ కు చేసిన సిఫారసు మేరకు జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాల అందిన అటువైపు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**మిల్లుల్లో ధాన్యం దిగినట్లు ట్రాక్ షీట్లు.**

విజిలెన్స్ అధికారులు పట్టుకున్న అక్రమ ట్రాక్ షీట్లు ఇప్పుడు పెద్ద దర్యాప్తుకు దారితీస్తున్నాయి.మిల్లులలో ధాన్యం దిగలేదని మిల్లింగ్ యంత్రాల రికార్డులు చెబుతున్నాయి. **విజిలెన్స్ విచారణలో బయటపడిన మాయాజాలం....**

ప్రభుత్వం వేలం వేసిన ధాన్యంలో వాస్తవంగా యాదాద్రి భువనగిరిజిల్లాలో 1 లక్ష,86 వేల181 మెట్రిక్ దాన్యం ఉంటే అందులో కేవలం 262 ఆర్వోల ద్వారాసుమారుగా 1,53,867 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నికొంతమంది మిల్లర్లు నిజాయితీగా ఎగుమతి చేస్తే సుమారుగా 73 కోట్ల విలువ చేసే మరో 32314మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది రైస్మిల్లర్లు నేటికీ ఎగుమతి చేయాల్సి ఉంది. అదే నల్లగొండ జిల్లాలో 130 రైస్ మిల్లులకు సుమారుగా3,04,833 మెట్రిక్ టన్నుల ధాన్యానికి టెండర్ వేస్తే ఇప్పటి వరకు కేవలం 339ఆర్వోలద్వారా సుమారుగా 1,92,653 మెట్రిక్టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతిచేస్తే సుమారుగా 249 కోట్ల విలువ చేసే మరో1,12,180 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమందిమిల్లర్లు నేటికీ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది.**సిఫారసులకే పరిమితమైన చర్యలు..**

ఇప్పటివరకు చేసిన విచారణల ఫలితంగా కొన్ని సస్పెన్షన్లు, హెచ్చరికలు మాత్రమే వెలువడ్డాయి.నిజంగా నేరం చేసిన మిల్లర్లనుఇంకా అధికారికంగా 'బ్లాక్ లిస్ట్ చెయ్యకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**దారి మళ్లిన ప్రజాధనం తిరిగి చేరుతుందా?...**

ఇప్పటికే నిధుల మళ్లింపు, బోగస్ కొనుగోళ్లు, తూకం లేకుండా మిల్లులో దిగుమతి అయినట్లు ట్రక్ షీట్లు ను సృష్టించిన అక్రమాలపై సివిల్ సప్లై కార్పొరేషన్, విజిలెన్స్, ఆడిట్ విభాగాలు వేర్వేరు దిశల్లో విచారణలు జరుపుతున్నాయి.కానీ ఈ దర్యాప్తులన్నీ పేపర్‌పై మాత్రమే ఆగిపోకుండా, వాస్తవ చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది.ఈ వ్యవహారంలో ఒక పెద్ద రాకెట్ పనిచేస్తోందని,తగిన చట్టపరమైన చర్యలు లేకుంటే ప్రజాధనం తిరిగి రాదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇకనైనా ప్రభుత్వం వ్యవస్థను బలపరచి, నిజమైన రైతు ధాన్యం రక్షి ంచే దిశగా కఠిన చర్యలు తీసుకుంటుందా?లేదా ఈ గోల్‌మాల్ వ్యవహారం కూడా గతంలోలాగే ఫైల్స్‌లోనే ముగుస్తుందా? తేలాల్సి ఉంది

# నేరస్తులపై ప్రత్యేక నిఘా : జిల్లా ఎస్పీ నర్సింహ

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి సైబర్ నేరాల పట్ల చైతన్యం కలిగించాలి గంజాయి నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*





జిల్లా వ్యాప్తంగా నేరస్తులపై, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ శుక్రవారం సందర్శించారు. జిల్లాలో హుజూర్నగర్ నియోజకవర్గం పూర్తి వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడ ప్రజలందరూ వ్యవసాయం చేసుకొని జీవించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంత ప్రజల కోసం పోలీస్ సర్వీస్ మెరుగైన రీతిలో అందించాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గంజాయి సైబర్ నేరాలు జరుగు తుంటాయని తెలిపారు. వీటిని కట్టడి చేస్తూ ఆయా ప్రాంతాల ప్రజలకు పోలీసులు సరైన సేవలను అందించాలని కోరారు. సైబర్ నేరాలపై, గంజాయి నివారణపై ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులను గౌరవించాలని ఫిర్యాదు పై వెంటనే స్పందించాలని ఆదేశించారు. కొన్ని విషయాలలో ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ప్రమాదాల జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి బారికేడ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు నేరాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు పటిష్టంగా ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గం లో 150 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ మొత్తంలోనే అత్యధికంగా గరిడేపల్లిలో 57 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఒక పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాకుండా ఆ సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ కార్యాలయం తో పాటు రాష్ట్ర డిజిపి కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తప్పు చేసిన వారు నేరాలకు, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడేవాళ్లు ఎట్టి పరిస్థితిలో తప్పించుకునే పరిస్థితి ఉండదని వివరించారు. ప్రతిరోజు సీసీ కెమెరాలు మానిటరింగ్ చేస్తామని తద్వారా ప్రజలకు పోలీసులు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నూతనంగా నిర్మించిన రిసెప్షన్ గదిని ప్రారంభించారు. లాకప్ గదిని, పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సిఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఎస్సై చలి కంటి నరేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ విజయవంతం



*హాలియా (తిరుమలగిరి సాగర్) అక్టోబర్ 31 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పచ్చజెండా ఊపి ప్రారంభం చేసిన సబ్ ఇన్స్పెక్టర్ వీర శేఖర్ మండల విద్య అధికారి శ్రీనివాస్ మండల కేంద్రంలో ని బస్ స్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో అన్ని పాఠశాల యువతీ-యువకులు అధిక సంఖ్యలో పాల్గొని దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఈ రన్ ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు, ఏకతా స్ఫూర్తి ప్రజల్లో ప్రతిధ్వనించే విధంగా దేశ ఏకతా భావాన్ని మరింత బలపరచాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అన్ని పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది స్థానికులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి

*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్31*

నిడమనూరు మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం నిడమనూరు మండల కేంద్రం నుండి నిడమనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉప్పుసురేష్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులతో స్కూల్ టీచర్లతో కలిసి రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం ప్రకారం 2 రన్నింగ్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు ఎంపీడీవో హిమబిందుకు ఘన సన్మానం నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్31 నూతన నిడమనూర్ ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న వాలుగొండ హిమబిందువును నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీడీవో హిమబిందువును శుక్రవారం ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మార్కెట్ సెక్రటరీ చంద్రరావు సూపర్వైజర్ మోనిక రమాదేవి , డైరెక్టర్లు అనిల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

*మఠంపల్లి. అక్టోబర్ 31 ప్రభాతవార్త.*




సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మఠంపల్లి ఎస్సై పి.బాబు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గర నుండి జానపాడు రోడ్డులోని ప్రభుత్వ మోడల్ స్కూల్ వరకు 2 కె రన్ నిర్వహించారు మండల కేంద్రంలోని వివిధ పాఠశాల విద్యార్థులు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, దేశ సమగ్రత, దేశ అంతర్గత భద్రత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పంతో భారతదేశాన్ని ఏకీకృతం చేశారన్నారు యువత విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ దృఢమైన ఐకమత్యమైన భారత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు వివిధ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది గుండు అంజయ్య గౌడ్ ఎరగాని రామయ్య గౌడ్ ముత్తినేని కృష్ణ రామాంజనేయులు పంగా రవి వివేక్ లక్ష్మణ్ రవీందర్ లింగరాజు సైదులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు.

*మఠంపల్లి. అక్టోబర్ 31 ప్రభాతవార్త.*

మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను మఠంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవ చేశారని గరీబి హటావో నినాదంతో పేదలకు ఆమె చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటి పులి శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శౌరి వల్లపు దాసు మహేష్ దైద రాయలు కర్నె వెంకటేశ్వర్లు బాబు నరసయ్య లక్ష్మి హనుమంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. అక్టోబర్ 31ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది,

# గ్యాస్ వినియోగదారులకు ఈ కేవైసీ తప్పనిసరి

*గరిడేపల్లి, అక్టోబర్ 31,ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యాస్ సబ్సిడీ పొందాలంటే ప్రతి వినియోగదారుడు ఈ కేవైసీ ప్రతి సంవత్సరం చేయించుకోవాలని భారత్ గ్యాస్ మేనేజర్ బండ పుల్లారెడ్డి కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ కంపెనీకి సంబంధించిన గ్యాస్ ఏజెన్సీ కార్యానికి వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని, లేని పక్షంలో గ్యాస్ సరఫరా చేసే డెలివరీ బాయ్ వద్ద ఉండే యాప్ ద్వారా కూడా ఈ సేవలు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. గరిడేపల్లి మండలంలోని భారత్ గ్యాస్ వినియోగదారులంతా మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఉన్న భారత్ గ్యాస్ కార్యాలయానికి వచ్చి వినియోగదారులు ప్రతి ఏడాది ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ కేవైసీ చేయించుకున్న వినియోగదారులకు మాత్రమే గ్యాస్ సబ్సిడీ అందుతుందని తెలిపారు. ఏడాదికి వినియోగదారులకు 9 సిలిండర్లు పంపిణీ చేస్తూ వాటికి కేంద్రం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోకుంటే 8వ, తొమ్మిదవ సిలిండర్కు సబ్సిడీ వర్తించదని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకుంటే కేంద్రం తిరిగి నిలిపివేసిన సబ్సిడీని చెల్లిస్తారని తెలిపారు. లేనిపక్షంలో వినియోగదారులకు సబ్సిడీ శాశ్వతంగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తారు కానీ సబ్సిడీ మాత్రం రాదని వివరించారు. వినియోగదారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. వినియోగదారులు వివరాల కోసం గరిడేపల్లిలోని భారత్ గ్యాస్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఊటుకూరు జిల్లా పరిషత్ పాఠశాలకు25 డ్యూయల్ టాప్ బెంచీలు, 5 టేబుల్స్ అందజేత



*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్31*

మండలంలోని ఊట్కూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం 25 డ్యూయల్ బెస్ట్ ఆఫ్ బెంచీలు !! ఐదు టేబుల్స్ నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి సహకారంతో 1, లక్ష 50వేల రూపాయల విలువ గల సిఎస్ఆర్ నిధులు నాట్కో ఫౌండేషన్ హైదరాబాద్ వారు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, నిడమనూరు మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, మండల విద్యాధికారి లావూరి., వెంకన్న నాయక్ మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరీ మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ గౌడ్, హెడ్మాస్టర్ శ్రీధర్, నర్సింగ్ శ్రీను, బొల్లెపల్లి జానయ్య గౌడ్, ఉపాధ్యాయులు కంచి సైదులు, సుదర్శన్, అర్చియా, శ్రీవల్లి, గీత, రమాదేవి, సైదులు, మేరెడ్డి వెంకటరమణ, బొల్లెపల్లి రమేష్, ఎలిజాల, జానయ్య నర్సింగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ చేసిన సేవలు గొప్పవి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

భారతదేశ ప్రధానమంత్రిగా దేశంలో గొప్ప గొప్ప సంస్కర ణలు చేసి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప మహిళా నాయ కురాలు ఇందిరాగాంధీ అని పలువురు కాంగ్రెస్ నాయ కులు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో ఇందిరాగాంధీ జయంతి సంద ర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ బ్యాంకుల జాతీ యకరణ, పేదరిక నిర్మూలన, భూసంస్కరణల అమలు చేసి దేశంలో ఎంతో మంది పేద బడుగు వర్గాలకు ఆమె అందించిన సేవలు వెలకట్టలేనివని పొగిడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జునరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివా రెడ్డి, ఎండి అజీజ్ పాషా, మన్సూర్ అలీ, మజీద్ మేస్త్రి, జక్కుల మల్లయ్య, చిట్యాల అమర్నాథరెడ్డి, పాశం కోటమ్మ, చప్పిడి సావిత్రి వల్లపుదాసు కృష్ణ, సైదా మేస్త్రి, బెల్లంకొండ వెంకటనారాయణ, సమ్మెట సుబ్బ రాజు, బెల్లంకొండ శ్రీని వాస్, బొడ్డు గోవిందరావు, తేజవ త్ సైదులు నాయక్, బచ్చు రామారావు, మేళ్లచెరువు ముక్కం టి,ఉప్పల వెంకటేశ్వర్లు రామ్మూర్తి ముషం సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఏక్తా దివస్

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నాయకులు ఏక్తా దివ స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్, ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకు లు చింతలపూడి ఉమా మహేశ్వరరావు గుండా గోపి జగిగల శ్రీనివాస్ గౌడ్, కంటు నాగరాజు, పులి నరసింహా రావు, బలవంత్ సింగ్, రాజు, రాధా కృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు